teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 104 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 8 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ′5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కొనసాగుతున్న పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ

**సెప్టెంబర్ 20 నుంచి 26 వరకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన**

**వెబ్ ఆప్షన్ల నమోదుకు సెప్టెంబర్ 19 నుంచి 28వరకు అవకాశం**




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవలే రాతపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచినట్లు టీజీపీఎస్సీ ప్రకటించారు. పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలిచారు. సెప్టెంబర్ 20 నుంచి 26వ తేదీ వరకు

మిగతా 2 లో



## వెనుకబడిన ప్రాంతాలకు కార్పొరేట్ కంపెనీలు సహకారం అందించాలి

**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**కార్పొరేట్ కంపెనీలకు పిలుపునిచ్చిన మంత్రి సీతక్క**

.. వివరాలు 2లో



# తెలంగాణకు భారీ వర్ష సూచన

## మళ్లీ విజృంభించనున్న వరుణుడు

**రాష్ట్రంలో కనిపిస్తోన్న ఉపరితల ఆవర్తనం ప్రభావం**

**ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**హెచ్చరికలు జారీ చేసిన హైదరాబాద్ వాతావరణ శాఖ**



హైదరాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): గత నాలుగైదు రోజులుగా శాంతించిన వరుణుడు మళ్లీ ప్రతాపం చూపించనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం రాష్ట్రంలో కనిపిస్తోంది. ఈ ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో బుధవారం నుంచి 3 రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని ఆరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. వర్షాల నేపథ్యంలో

మిగతా 2 లో




## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై డెప్యూటి సీఎం కీలక వాఖ్యలు

**4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించాం**

**కొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తాం**

ఆదిలాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యం కొలువుదీరిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి, అనేక ఇబ్బందులు వెంటాడుతున్నా వేటినీ మర్చిపోకుండా హామీల అమలుకు నిధులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ

మిగతా 2 లో



## మంత్రి ఉత్తమ్ చైర్మన్ గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ

మిగతా 2 లో

## తెలంగాణలో బై ఎలక్షన్ నిర్వహణకు మోగిన నగారా

**ఈ మేరకు ఈసీ షెడ్యూల్ విడుదల**

**ఆగస్టు 14 నుంచి 21 వరకు నామినేషన్ల స్వీకరణ**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన

మిగతా 2 లో





## అకారణంగా కండక్టర్‌ను తప్పించారన్నది అవాస్తవం

**స్పష్టం చేసిన టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్**

.. వివరాలు 2లో



## పార్టీ ఫిరాయింపుల పిటిషన్ పై ముగిసిన వాదనలు

**వాదనలు విన్న హైకోర్టు**

**తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటన**

**ఇతర రాష్ట్రాల్లోని కోర్టు తీర్పులను సమర్పించిన బీఆర్ఎస్ తరుపు న్యాయవాదులు**

2

## కొన్ని గ్రాముల అధిక బరువుతో "వినేష్ ఫోగట్" ఒలింపిక్స్‌కు అనర్హత

**నిరాశను వ్యక్తం చేయడానికి పదాలు లేకుండా పోయాయి : ప్రధాని మోదీ**

న్యూ ఢిల్లీ, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): పారిస్ ఒలింపిక్ గేమ్స్ 2024లో అంతిమ కీర్తి శిఖరాగ్రంలో నిలిచిన భారత ఏస్ గ్రాప్లర్ వినేష్ ఫోగట్ ఇప్పుడు పోటీ నుండి పూర్తిగా అనర్హత పొందారు. 50 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ విభాగంలో పోటీపడుతున్న వినేష్ తన ఈవెంట్ కోసం పరిమితికి మించి బరువుతో పోటీకి దూరంగా ఉంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్ (ఐఓఏ) ఒక ప్రకటనలో, జట్టు రాత్రిపూట ఎంత ప్రయత్నించినప్పటికీ, రెజ్లర్ వినేష్ ఫోగట్ ఈ ఉదయం 50 కిలోల పరిమితి కంటే కొన్ని గ్రాముల బరువుతో ఉన్నారు. ఇదిలా ఉంటే, ఆమె

మిగతా 2 లో






## వైద్య శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ విద్యార్థులకు తీరని నష్టం

**ప్రభుత్వ జీవో విద్యార్థులకు నష్టం చేసేదిగా ఉంది:హరీష్ రావు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వాఖ్యలు**

న్యూ ఢిల్లీ, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ఎంబీబీఎస్ సీట్ల అడ్మిషన్ ప్రక్రియకు వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన సందర్భంగా ఆయన

మిగతా 2 లో

## గాంధీ భవన్ వద్ద నెలకొన్న ఉద్రిక్తత

**ఎరుపు రంగు దుస్తులతో బీజేపీ కార్యాలయం వైపు దూసుకెళ్లే యత్నం**

**మహిళా కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు**

హైదరాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మహిళా కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఎరుపు రంగు దుస్తులు వేసుకొని బీజేపీ ప్రధాన కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ సోషల్ మీడియాలో ప్రచారం

**ఆందోళనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు**

**ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సంచలన వాఖ్యలు చేసిన కేటీర్**



.. వివరాలు 2లో

## తెలంగాణ డ్రైవర్లూ.. ఏపీ వారిపై మానవత్వం చూపండి

**రాజధాని గడువు ముగిస్తే ఉండకూడదనడం సరికాదు**

**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డ్రైవర్లూ ఏపీ వారిపై మానవత్వం చూపండని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాజధాని గడువు తీరగానే హైదరాబాద్లో

మిగతా 2 లో



# తెలంగాణకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ రోజు ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమై మబ్బులు కుమ్ముకుంది. అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు, ఏపీలో ఈ ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈరోజు అల్లూరి సీతారామరాజు, విజయనగరం, బాపట్ల, కృష్ణా, పార్వతీపురం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.



## మంత్రి ఉత్తమ్ చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్‌వర్క్ పై పద్ధతులు, మార్గ దర్శకాలను అధ్యయనం చేయడానికి, అలాగే సిఫార్సు చేయడానికి ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యపు పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి (ఐ క్యాడ్, ఆహారం పౌర సరఫరాల మంత్రి) ఛైర్మన్ గా, తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి, మరియు హ్యాండ్లూమ్స్ టెక్స్‌టైల్స్ మంత్రి) సభ్యుడుగా, జూపల్లి కృష్ణారావు (ప్రొహిబిషన్ ఎక్సైజ్ మంత్రిబీ టూరిజం కల్చర్ మరియు ఆర్కియాలజీ మంత్రి) సభ్యుడుగా ఎన్నికయ్యారు. అలాగే ప్రభుత్వ కార్యదర్శి, ఐక్యాడ్ శాఖ పై క్యాబినెట్ సబ్ కమిటీకి సభ్యుడు కన్వీనర్ గా ఉంటారు. ప్రభుత్వం ఈ క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి సిఫార్సులను సమర్పించాలి.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై డెప్యూటి సీఎం కీలక వాఖ్యలు



మొదటి పేజీ తరువాయి


పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రూ. 500 గ్యాస్ సిలిండర్, ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ఇప్పటికే అమలు చేసి చూపించామని పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన పిప్పిరిలో రూ. 20.50 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ. 5 లక్షల వ్యయంతో రెండు గదుల ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తామని భట్టి ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీలకు మరో లక్ష అదనంగా కలిపి రూ. 6 లక్షలు ఇస్తామని తెలిపారు.

## వెనుకబడిన ప్రాంతాలకు కార్పొరేట్ కంపెనీలు సహకారం అందించాలి



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్‌లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం,ఉపాధి, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూతనిచ్చేలా కంపెనీలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజకవర్గాల్లో సీఎస్ఆర్ నిధులను వెచ్చి%శీ%చేందుకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.

## అకారణంగా కండక్టర్‌ను తప్పించారన్నది అవాస్తవం



హైదరాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): జనగామ డిపోనకు చెందిన ఒక కండక్టర్‌ను అకారణంగా విధుల నుంచి తప్పించారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, ఇది పూర్తి అవాస్తవమని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సజ్జనార్ పోస్ట్ చేశారు. ఈ నెల 1వ తేదిన ఒక మహిళ, తన తల్లి, ఏడాది కుమారుడితో కలిసి హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు జనగామ డిపోనకు చెందిన బస్సు ఎక్కారు. వీరంతా మొదటి వరసలో ఉన్న మహిళా రిజర్వ్‌డ్ సీట్లలో కూర్చున్నారు. ఆ సమయంలో ఆ సీట్లను ఖాళీ చేయాలంటూ కండక్టర్ శంకర్ వారితో అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించారు. లేకుంటే బస్సు దిగి వెళ్లిపోవాలని చెప్పారు. తన అమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పిన వినకుండా ముగ్గురిని మడికొండ వద్ద బస్సులోంచి దింపేశారు. ఈ నేపథ్యంలోనే బాధిత మహిళా ప్రయాణికురాలి భర్త సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఎక్స్ (ట్విట్టర్) ద్వారా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన వివరాలతో పాటు బస్సు, డ్రైవర్, కండక్టర్ ఫొటోలను పోస్ట్ చేశారని సజ్జనార్ వెలడించారు. ఈ ఘటనపై యాజమాన్యం విచారణకు ఆదేశించిందని, ఈ ఆదేశాలతో ఆర్టీసీ వరంగల్ రీజియన్ అధికారులు విచారణ జరిపారన్నారు. ఈ విచారణలో మహిళా ప్రయాణికురాలి పట్ల దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించడం, నిబంధనలకు విరుద్ధంగా మార్గమధ్యంలో బస్సులోంచి వారిని దించినట్లు తేలడంతో కండక్టర్‌ను విధుల నుంచి తప్పించడం జరిగిందని స్పష్టం చేశారు. గతంలోనూ శంకర్‌పై ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయన్నారు. దీంతో రెండు సార్లు సస్పెండ్ చేయడంతో పాటు ఒక సారి ఆయనను విధుల నుంచి తొలగించడం (రిమూవ్) జరిగిందని గుర్తు చేశారు. అంతేకాదు, అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వేర్వేరుగా ఐదు సార్లు మూడున్నరేళ్ల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని, మొత్తంగా 12 సార్లు శంకర్‌పై ఫిర్యాదులు వచ్చాయన్నారు. అయినా మానవత దృక్పథంతో సంస్థ ఆయనకు పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. తాజాగా మళ్లీ ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి గతంలో మాదిరిగానే శాఖపరమైన చర్యలను సంస్థ తీసుకుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులే దేవుళ్ళు. ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలందించేందుకు సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. 45 వేల ఆర్టీసీ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రతి రోజు సగటున 55 లక్షల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సేవాతత్పరత చాటుతున్న సిబ్బందిని ఎక్స్‌ట్రామైల్ కార్యక్రమం ద్వారా సంస్థ సత్కరిస్తోందని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులను సంస్థ సీరియస్‌గా తీసుకుంటోందని, వాటిని వీలైనంత త్వరగా విచారణ జరుపుతోందన్నారు. ఫిర్యాదుల విషయంలో నిబంధనల ప్రకారమే యాజమాన్యం నడుచుకుంటోందని, అన్ని కోణాల్లో సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నట్లు పోస్ట్ చేశారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ సోషల్ మీడియాలో ప్రచారం



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమై అష్టకష్టాలు పడుతోంది. రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేని స్థితికి చేరుకుంది. ఓ వైపు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు, మరోవైపు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం ఎంక్వైరీ కమిషన్లు వేయడం ఆ పార్టీకి ఊపిరి సలపకుండా చేస్తోంది. తాజాగా, సోషల్ మీడియా వేదికగా బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం కాబోతోందంటూ వార్తలు ఓ రేంజ్‌లో చక్కర్లు కొడుతున్నాయి. కాంగ్రెస్‌ను ఆపాలంటే ఓ జాతీయ పార్టీ సహకారం అవసరం అని బీఆర్ఎస్ భావిస్తున్నట్లుగా వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ పరిణామంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఏదో తెలియని ఆందోళన నెలకొంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. 24 ఏళ్లుగా అఖుంటిత దీక్షతో వందలాది మంది విధ్వంసకారులు, తెలంగాణ వ్యతిరేక శక్తులతో బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంది. మేం చాలా విజయాలు సాధించాం. అలుపెరగని పోరాటం చేసి, ప్రగతికి, గర్వ కారణంగా నిలిచిన రాష్ట్రాన్ని సాధించి నిర్మించుకున్నాం. రాష్ట్ర గుర్తింపు, అభివృద్ధి కోసం మాతో పాటు లక్షలాది హృదయాలు కలిసి కొట్టుకున్నాయి. రహస్య ఎజెండాతో, నిరాధారమైన పుకార్లతో మా పార్టీపై బురదజల్లే వారికి ఇదే చివరి హెచ్చరిక. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అబద్ధాలను ప్రచారం చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్య తీసుకుంటాం. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ సేవలందిస్తూనే ఉంటుంది. పడిపోతాం, లేస్తాం, పోరాడేది తెలంగాణ కోసమే మేము ఎన్నటికీ తలవంచం. జై తెలంగాణ అంటూ ట్వీట్ చేశారు.

## పార్టీ ఫిరాయింపుల పిటిషన్ పై ముగిసిన వాదనలు



హైదరాబాద్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విజయసేన్‌రెడ్డి బెంచ్ బుధవారం విచారణ చేపట్టింది. అయితే, ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. కాగా, పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావ్‌లు రాజకీయ లబ్ధి కోసమే పార్టీ మారారంటూ బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు తన వాదనలు వినిపించారు. అదేవిధంగా మూడు నెలల్లోపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇక మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినప్పుడు ఆ రాష్ట్రాల్లోని కోర్టులు వెలువరించిన తీర్పులను ధర్మాసానికి విన్నవించారు. స్పీకర్‌కు, మణిపూర్ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన కాపీని సైతం కోర్టుకు అందజేశారు. ఈ క్రమంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది జంధ్యాల రవిశంకర్ స్పీకర్‌కు న్యాయస్థానాలు స్పీకర్ ఆదేశాలు ఇవ్వడం వీలు పడదంటూ తన వాదనలు వినిపించారు. ప్రజల చేత ఎన్నికైన నాయకుల విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి హాజరై ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ తగిన పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం పడుతుందని కోర్టుకు విన్నవించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేస్తున్నామని తెలిపింది.

## వైద్య శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ విద్యార్థులకు తీరని నష్టం



మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం గుడ్డెద్దు చేనులో పడ్డట్టు ఉందన్నారు. ప్రభుత్వానికి ఓ ప్రణాళిక, పద్ధతి లేదని, మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో మన విద్యార్థులకు నష్టం చేసేదిగా ఉందన్నారు. తెలంగాణలోనే తెలంగాణ విద్యార్థులు స్థానికేతరులుగా మారే ప్రమాదముందని, తెలంగాణ రాకముందు స్థానికులకు 60, 70 శాతం ఉద్యోగాలు 40, 30 శాతం రిజర్వేషన్లు ఉండేవి అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రపతి ఉత్తర్వులు సవరింపజేసి స్థానికులకు 95% రిజర్వేషన్లు అమలు చేశారని తెలిపారు. 2018లో జీవో 124 ద్వారా స్థానికులకు 95% రిజర్వేషన్ అమలు చేశామని, తెలంగాణ వచ్చేనాటికి 2,850 ఎంబీబీఎస్ సీట్లు వుండేవి.. కేసీఆర్ చొరవతో అవి 9,000కు పెరిగాయి అన్నారు. 24 ప్రైవేట్ కళాశాలల్లో బీ కేటగిరీలో తెలంగాణ పిల్లలకు 1,072 సీట్లు వచ్చాయి అని తెలిపారు. అయితే తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉన్న నాన్ లోకల్ రిజర్వేషన్ ముఖ్యంగా ఏపీ వారికి 15 శాతం పదేళ్ల పాటు కొనసాగించాం 2024 జూన్ 2 వరకు అది కొనసాగిందన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 2024 జూన్ 2 అది అనివార్యంగా అడ్మిషన్ల విషయంలో కొనసాగిందని ఆయన అన్నారు.

## తెలంగాణలో బై ఎలక్షన్ నిర్వహణకు మోగిన నగారా



మొదటి పేజీ తరువాయి

కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో ఆ రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహణకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 14 నుంచి 21 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 26, 27 చివరి తేదీ. సెప్టెంబర్ 3నఈ ఎన్నిక జరగనుంది. అదేరోజు ఎన్నికల ఫలితాలను ఈసీ విడుదల చేయనుంది. తెలంగాణతో పాటు మిగతా 11 స్థానాలకు షెడ్యూల్ ను విడుదల చేసింది.

## తెలంగాణ డ్రైవర్లూ.. ఏపీ వారిపై మానవత్వం చూపండి

మొదటి పేజీ తరువాయి

ఉండకూడదంటూ తెలంగాణవారు అడ్డుకుంటున్నట్లుగా తెలిసిందని, ఇది సరికాదన్నారు. ఇది రెండువేల కుటుంబాలకు సంబంధించిన అంశమన్నారు. ఏపీలో రాజధాని పనులు ప్రారంభం కాగానే ఇక్కడి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుందని ఆకాంక్షించారు. అప్పటి వరకు సాటి ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో చూడాలని విజ్ఞప్తి చేశారు. పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. ఆలిండియా పర్మిట్తో తెలంగాణ తాత్కాలిక పర్మిట్ తీసుకొని క్యాబ్లు నడుపుతున్న తమను తెలంగాణ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పలువురు ఏపీ డ్రైవర్లు జనసేనాని దృష్టికి తీసుకువెళ్లారు. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అర్జీని స్వీకరించిన పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. పవన్కు అర్జీ ఇచ్చిన అనంతరం ఓ క్యాబ్ డ్రైవర్ మాట్లాడుతూ ఏపీ క్యాబ్ కనిపిస్తే తగలుబెట్టండని హైదరాబాద్లో అంటున్నారని, ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పు శంషాబాద్ పోలీస్ స్టేషన్లో ఇచ్చామని చెప్పారు. ఏపీకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్పై మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారని, ఇందుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీ ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. అమరావతి అభివృద్ధి జరిగితే తెలంగాణ వారికి కూడా ప్రయోజనం కలుగుతుంది కాబట్టి కాస్త ఓపిక పట్టాలని తెలంగాణవారికి ఆయన విజ్ఞప్తి చేశారన్నారు. పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారన్నారు.

## గాంధీ భవన్ వద్ద నెలకొన్న ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

ప్రయత్నించారు. దీంతో.. పోలీసులు మహిళా కాంగ్రెస్ నేతలను గాంధీభవన్ గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో మహిళా కాంగ్రెస్ నేతలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దేశంలో మహిళలకు రక్షణ లేదని నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ మహిళ కాంగ్రెస్ బీజేపీ ఆఫీసుల ముట్టడికి పిలుపునిచ్చింది. అధిక ధరల వద్ద మహిళలు ఇబ్బందులు పడుతున్నారని మహిళలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వారు బీజేపీ ఆఫీసుల ముందు నిరసనకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నాంపల్లి గాంధీ భవన్, బీజేపీ ఆఫీసు పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## కొన్ని గ్రాముల అధిక బరువుతో "వినేష్ ఫోగట్" ఒలింపిక్స్‌కు అనర్హత

మొదటి పేజీ తరువాయి

అనర్హత వేటు తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెజ్లర్‌కు ఓదార్పునిచ్చారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, ప్రధాని మోడీ ఈ ఎదురుదెబ్బ బాధ కలిగించిందని, తన నిరాశను వ్యక్తం చేయడానికి పదాలు లేకుండా పోయానని అన్నారు. రెజ్లర్ ఫోగాట్ ఛాంపియన్‌లలో ఛాంపియన్ అని, ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, భారతదేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. అందరూ ఆమె కోసం వేళ్లూనుకుంటున్నారని, ఈ ఎదురుదెబ్బ నుంచి ఆమె మరింత బలంగా తిరిగి వస్తుందని ఆశిస్తున్నట్లు మోదీ హైలైట్ చేశారు. ప్రధాని మోడీ ఐఓఏ ప్రెసిడెంట్ పిటీ ఉషతో కూడా మాట్లాడి, ఈ విషయంపై ప్రత్యక్ష సమాచారాన్ని కోరింది మరియు వినేష్ ఎదురుదెబ్బ నేపథ్యంలో భారతదేశానికి ఉన్న ఎంపికలను అన్వేషించారు. వినేష్ ఫోగట్ కేసులో సహాయం చేయడానికి పూర్తి స్థాయి ఎంపికలను అన్వేషించాలని మిస్టర్ మోడీ ఐఓఏ అధ్యక్షుడిని కోరినట్లు వర్గాలు తెలిపాయి. మల్లయోధుడికి సహాయం చేస్తే ఆమె అనర్హతపై తీవ్ర నిరసన తెలియజేయాలని పిటి ఉషను ప్రధాని కోరారు.

## కొనసాగుతున్న పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ప్రతి రోజు ఉదయం 10:30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. వెబ్ ఆప్షన్లు సెప్టెంబర్ 19 నుంచి 28వ తేదీ వరకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. కమిషన్ వెబ్‌సైట్ నుంచి చెక్ లిస్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్‌లో ఉన్న ప్రతి పత్రంపై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేయించుకోవాలని, తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## బంగ్లాదేశ్‌లో అల్లర్లు పాక్, ఐసిస్ పనేనా?

దేశంలో ప్రజా వ్యతిరేక చర్యలు ఏవైనా ప్రభుత్వాలు తీసుకుంటే ప్రజలు తిరగడతారనడానికి అతి పెద్ద ఉదాహరణ బంగ్లాదేశ్. రిజర్వేషన్లు ప్రధాని షేక్ హసీనా పదవకి? ఎసరు తెచ్చాయి. చివరకు ఆమె తన పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఇటీవల శ్రీలంకలో ఆర్థిక మాంద్యం కారణంగా ప్రజలు తిరగబడి ప్రధాని నివాసంలోకి చొరబడి అక్కడ బీభత్సం సృష్టించిన సంగతిని చూశాం. ఇప్పుడు తాజాగా బంగ్లాదేశ్ లోనూ షేక్ హసీనా నివాసం ఉండే భవనంలోకి ఆందోళనకారులు చొరబడి అందిన కాడికి వస్తువులను దోచుకెళ్లారు. సైన్యం ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చివరకు బంగ్లాదేశ్ లో సైనిక పాలన విధించారు. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబీకులకు ప్రభుత్వం 30 శాతం రిజర్వేషన్లు కల్పించింది. కొన్నేళ్లుగా ఉద్యోగాలు లేక నిరాశలో ఉన్న యువత ఈ నిర్ణయంపై ఆందోళనలకు దిగింది. నిరసనలు హింసాత్మకంగా మారడంతో రిజర్వేషన్లను ఐదు శాతానికి తగ్గించాలని సుప్రీం ఆదేశించింది. 93 శాతం ప్రతిభ ఆధారంగా, రెండు శాతం మైనార్టీలు, దివ్యాంగులకు కేటాయించాలని తెలిపింది. అయితే పూర్తిగా రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆందో ళనకారుల డిమాండ్ గా వినిపిస్తుంది. ఇదే అతి పెద్ద ఆందోళనగా మారింది. ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విడిపోయి ఘర్షణలకు దిగారు. బంగ్లాదేశ్ నుంచి పొరుగునే ఉన్న భారత్‌లోని త్రిపుర రాజధాని అగర్తలకు ప్రత్యేక మిలిటరీ హెలికాప్టర్‌లో హసీనా చేరుకున్నారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె షేక్ హసీనా, ప్రపంచంలో అతి ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన మహిళగా పేరు పొందారు. బంగ్లాదేశ్ లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు తేవాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రస్తుత పరిస్థితికి దారి తీసింది. స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు 30 శాతం ఉద్యోగ కోటాను పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో గత నెలలో నిరసనలు ప్రారంభమయ్యాయి. బంగ్లాదేశ్ జనాభా 17 కోట్లకు పైగా ఉన్నారు. అందులో దాదాపు 3 కోట్లకు పైగా యువకులు నిరుద్యోగులుగా ఉండగా, వారిలో కొందరు విద్యకు దూరం అయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్ కోటాను ప్రభుత్వం కొట్టేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలనే తాము శిరసావహిస్తామని షేక్ హసీనా స్పష్టం చేశారు. విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చేందుకు హసీనా నిరాకరించడంతో పరిస్థితి బాగా తీవ్రం అయింది. అంతేకాక, 1971 సమయంలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారి వారసులకు ఈ కోటా వర్తింపజేయడాన్ని వ్యతిరేకిస్తున్నవారు 'రజాకార్లు' అని పేర్కొంటూ షేక్ హసీనా వ్యాఖ్యలు చేశారు. దీంతో జూలై నెలలో ఢాకా యూనివర్సిటీలోని తమ హాస్టళ్లను వదిలేసి వేలాది మంది విద్యార్థులు నిరసన తెలిపారు. హసీనా వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పౌరుల్లో అశాంతిని కలిగించింది. దీంతో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు సివిల్ సర్వీస్ ఉద్యోగాల విషయంలో వివాదాస్పద కోటా విధానాన్ని వెనక్కి తీసుకుంది. దాని పరిధిని తగ్గించింది కానీ పూర్తిగా రద్దు చేయలేదు. దేశ వ్యాప్తంగా నిరసనల్లో పాల్గొంటున్న వారు విద్యార్థులు కారని, వారంతా ఉగ్రవాదులు అని ప్రధాని షేక్ హసీనా కొన్ని మాటలు అన్నారు. వారిని అణచివేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. దీంతో నిరసన కారులు మరింత రెచ్చిపోయారు. వన్, టూ, త్రీ, ఫోర్.. షేక్ హసీనా ఈజ్ ఏ డిక్టేటర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిరసన కారులను అదుపు చేసేందుకు బంగ్లాదేశ్‌లో పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది కొద్ది వారాలుగా ప్రయత్నిస్తున్నారు. కానీ నిలువరించలేకపోతున్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన 'పూర్ణ అసహయోగ్ ఆందోళన్' ఢాకా నగరంతో పాటు కొద్ది రోజుల్లోనే దేశ వ్యాప్తంగా విస్తరించింది. ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి దిగిపోవాలనే విపరీతమైన డిమాండ్ చేయడంతో విద్యార్థి నాయకులు నిరసనలకు పిలుపునివ్వడంతో ఆ దేశంలో శాంతి భద్రతలు మరింతగా క్షీణించాయి. సివిల్ సర్వీసెస్ కోటాలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ విద్యార్థులు బయటికి వచ్చారు. రోడ్లు, రైల్వే లైన్లను మూసేయడం, కార్యకలాపాలను దిగ్బంధించడం మొదలుపెట్టారు. ఈ కోటా విధానం హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ అనుచరులకు అనుకూలంగా ఉందని వారు గొంతెత్తారు. జూలై 18 నాటికి ప్రశాంతత కోసం హసీనా చేసిన వ్యాఖ్యలపై విద్యార్థులు కదం తొక్కారు. ఆమె పదవి నుంచి దిగిపోవాలని, కొత్త ప్రభుత్వం రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాలతో పాటు బంగ్లాదేశ్ టెలివిజన్ మెయిన్ ఆఫీసును కూడా తగులబెట్టారు. జూలై 21న బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు ఉద్యోగ కోటాను తిరిగి ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ కోర్టు నిర్ణయాన్ని నిరసనకారులు హసీనా ప్రభుత్వంతో వారు చేసుకున్న పొత్తుగా భావించారు. అయినా కోర్టు తీర్పుతో నిరసనకారుల సంతృప్తి చెందలేదు. జరిగిన ఘర్షణల్లో 14 మంది పోలీసు అధికారులు, మరో 68 మంది మరణించారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఇక్బాల్ కరీం భుయాన్ ప్రజలవైపే నిలబడ్డారు. దళాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్యలను ఖండించారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ సాయుధ దళాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఇక చివరి నిరసనగా ఢాకాకు లాంగ్ మార్చ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని ఇంటిని కూడా ముట్టడించారు. దీంతో షేక్ హసీనా దేశాన్ని విడిచి వెళ్లిపోవాల్సి వచ్చింది

## పారిశుద్ధ్య నిర్వహణతో ప్రజా ఆరోగ్యానికి కృషి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



గోవిందరావు పేట, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం గోవిందరావు పేట మండలం, పస్రా గ్రామ పంచాయతిలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీలలో నిర్వహించే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనడంతో పాటు ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామస్థాయిలలో నియమించిన ప్రత్యేక బృందాల ద్వారా కార్యక్రమం నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో కార్యచరణ ప్రకారం కార్యక్రమం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ములుగు మండలం లోని రాయినిగూడెం పీహెచ్సి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్యూటీ పీరియడ్లో వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, విధులకు సకాలంలో హాజరుకావాలని, వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. 8వ తేదీన సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఫాగింగ్, ఆయిల్‌బాల్స్ పిచికారీ, వీధి కుక్కలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీలు గ్రామాలకు తరలండి

### ఒక్కో కార్పొరేట్ కంపెనీ.. ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించండి

### కార్పొరేట్ కంపెనీలను కోరిన మంత్రి సీతక్క




ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్ లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం,ఉపాధి, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూతనిచ్చేలా కంపెనీలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజకవర్గాల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చించేందుకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుదవారం ములుగులోని బండారుపల్లి రోడ్డు, కృష్ణ కాలని లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన సైడ్ డ్రైనేజ్ క్లీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖి చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టినదని తెలిపారు. మూడవ రోజు చేపట్టాల్సిన మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించుట, లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టుట, గుంతలు పడిన రహదారులను గుర్తించి గుంతలను పూడ్చే పనులు చేపట్టుట, త్రాగునీటి చేతిపంపులు వద్ద మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టుట జరుగుతుందని ఆయన తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కేవలం 5 రోజుల పాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పిడి ఓ రామకృష్ణ, ఎంపి ఓ రహిమొద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మండల్ మండల అధ్యక్షుడిగా గెలిపించండి సోదరిడిగా పనిచేస్తాను

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి నరేష్ కుమార్ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దగొని నరేష్ కుమార్ రెడ్డి పోటీ పడుతున్నారు, యువత కోసం వారి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికై ముందుకు వస్తున్న, నన్ను గెలిపించండి నాయకుడిగా కాదు యువత కొరకు ఒక సేవకుడిగా అన్నగా పనిచేస్తాననీ ఆయన అన్నారు. మండల యూత్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 10 వరకు జరగనున్న ఆన్లైన్ ఓటింగ్,యువత అవగాహన కొరకు. అయనా వివరించారు. మొదట మీ మొబైల్ ఫోన్ లో ఐవైసి ఆప్ ఇన్స్టాల్ చేసుకుని మీ దగ్గర ఉన్న మొబైల్ నెంబర్ తో లో లాగిన్ అయి ఓ.టి.పి నీ ఎంటర్ చేసిన అనంతరం ఎలెక్షన్ బటన్ మీద క్లిక్ చేసి,మెంబర్ షిప్,క్రియేట్ మెంబర్ షిప్ పై క్లిక్ చేయాలి,తరువాత పేజీ లో ఓటు వినియోగదారుడు పేరు, వృత్తి, తండ్రి లేదా భర్త వివరాలను జోడించవలసి ఉంటుంది. జెండర్, డేట్ అఫ్ బర్త్, క్యాటగిరి, ఎడ్యుకేషన్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడీ, అడ్రెస్స్, స్థానిక పిన్ ఎంటర్ చేయాలి, తరువాత మీ యొక్క ఐడీ ప్రూఫ్ దగ్గర ఓటర్ గుర్తింపు కార్డు నీ క్లిక్ చేసి, ఓటర్ కార్డ్ ఐడి నెంబర్ ని ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ యొక్క ఓటర్ కార్డు విభాగాన్ని ముందు, వెనకాల,ఫోటో తీసి యాప్ లి అప్లోడ్ చేయాలి. తదుపరి వీడియో గదారుడి ఫోటో అప్లోడ్ చేసి, వీడియో కాన్ఫరెన్స్ లో అటెండ్ కావాలి అందులో మీ యొక్క ఫేస్ ఐడి కొరకు మీ యొక్క నవ్వుని, మీ యొక్క కనుబొమ్మలను, మీ ముఖ వభాగాలను క్యాప్చర్ చేసుకుంటుంది. ఈ దశలో మీ యొక్క రాష్ట్రాన్ని,జిల్లా ని,అసెంబ్లీని, మండలముని,బూత్ ని, ఎంచుకోవలసి ఉ ంటుంది. ఆరవ దశలో మీరు ఓటు వేసే కాండేట్ పేరు నెంబరు ఉంటాయి.

అ) స్టేట్ ప్రెసిడెంట్.
ఆ) స్టేట్ జనరల్ సెక్రటరీ.
ఇ) డిస్టిక్ ప్రెసిడెంట్.
ఈ)డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ.
ఉ) అసెంబ్లీ ప్రెసిడెంట్.
ఊ) మండల్ ప్రెసిడెంట్.

వారిగా మీ యొక్క ఓట్లను వినియోగించుకున్న తర్వాత ఏజ్ (వయసు) డిక్లరేషన్ పై క్లిక్ చేసి, ప్రాసెసింగ్ ఫీ పే చేశాక మీరు వినియోగించుకున్న ఓటు సక్సెస్ఫుల్ గా నమోదు అవుతుంది. ఆయన తెలిపారు. మండల పరిధిలో యువత కు తోడుగా అంటూ సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## పాఠశాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే

### అభినందనలు తెలిపిన జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్



పెబ్బేరు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు తెలపడంతో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతూ ఇంటర్ కూడా అక్కడ చదువుకున్న పాఠశాలను ఎమ్మెల్యే దత్తత తీసుకోవడంతో ఆయన పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్టణ, మండల పూర్వ విద్యార్థుల తరఫున అభినందనలు తెలిపారు.

## పైరవీలు చేసే వారిని దూరం పెట్టండి

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): అధికారులు అవినీతి రహితంగా పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. తన పేరు చెప్పుకొని పైరవీలు చేసే వారిని దూరంగా పెట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో బెదిరింపులకు పాల్పడితే ఫిర్యాదు చేయండి, నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. రైస్ మిల్లర్స్, రియల్ ఎస్టేట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కల్పనలో, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ ప్రభుత్వ పథకాల్లో ఎమ్మెల్యే మనుషులమని లేదా వ్యక్తిగతంగా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తననంబర్ 9494216666కు ఫోన్ చేయాలని లేదా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



### మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో రాజు

ఆత్మకూర్, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మూలమల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని రైతు వేదిక ఆవరణంలో మూలమల్ల గ్రామ ప్రత్యేక పాలన అధికారి ఆత్మకూరు మండలం ఎమ్మార్వో రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి గ్రామ సీనియర్ నాయకులు సైక సహదేవుడు, ఎంపిటిసి లక్ష్మన్న, రామన్న గౌడ్, ఊసన్న, టెక్నీషియన్ ఆఫీసర్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, వెటర్నరీ ఆఫీసర్ నిర్మల, యువ నాయకులు శేఖర్, ఉదుట్ల మల్లీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వెంటనే పూర్తి చేయాలి



### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగపేట, కన్నాయిగూడెం మండలాల అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిపై అదనపు కలెక్టర్ పి.శ్రీజ అధ్యక్షతన, విద్యాశాఖ అధికారి పాణిని సమక్షంలో పాఠశాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రతి పాఠశాలకు కేటాయించిన నిధులు, మంజూరు చేయబడిన పనుల ప్రగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయవలసిందిగా సంబంధిత ఏఈ, వివో లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు మరియు మంగపేట, కన్నాయిగూడెం మండలాల ఏఈ, మండల విద్యాశాఖ అధికారి రాజేష్, రెండు మండలాల ప్రధానోపాధ్యాయులు, వివో లు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి



పరకాల, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణాలలోని వార్డులలో స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, వీధి దీపాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభు త్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భవిష్యత్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకునేలా ప్రజలంతా ముందుకు రావాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు, పట్టణాల్లో స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందనిన్నారు. పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే



లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛదనం –పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి గ్రామానికి,మండల స్థాయి అధికారిని,మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారని తెలిపారు. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను పరిశుభ్రాంగా ఉంచి మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని ఆదేశించారు. డెంగ్యూ ,మలేరియా జ్వరాలు ప్రబలకుండా చెర్యలు తీసుకుంటూ ప్రతిరోజు ఫాగింగ్ చెయ్యాలి అన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్ఛదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం – పచ్ఛదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని అధికారులు రెగ్యులర్ గా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# పరిశోధనలో పారదర్శకతే ప్రామాణికం

**ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొ. యం విద్యాసాగర్ రెడ్డి**

**విభాగాధిపతి ప్రొ.పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3వ రోజు కార్యక్రమం**





హన్మకొండ కేయు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనర్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీ. హెచ్ డి విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మూడో రోజులో భాగంగా ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ యం విద్యాసాగర్ రెడ్డి హాజరై "సామాజిక శాస్త్రల పరిశోదన స్వభావం, మరియు ప్రాముఖ్యత" అనే అంశం పై మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలు చాలా క్లిష్టమైనవని మానవ ప్రవర్తనా సరళిని అంచనావేయడం చాలా కష్టంగా తయారు అయినందువలన సామాజికశాస్త్ర పరిశోదకులు పరిశోధనలో పారదర్శకంగా నిశపాక్షికత, శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేశించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్ మరియు చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను,డాక్టర్ బండి శ్రీనివాస్ , పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

**రైస్ డెలివరీ పై తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సివిల్ సప్లై మంత్రి**




ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి 2023–24 సంవత్సర ఖరీఫ్, రబీ వడ్ల సిఎంఆర్ రైస్ డెలివరీ పై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్తో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబీ సీజన్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లుల వారీగా సిఎంఆర్ రైతు డెలివరీ లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, వీటిని రైస్ మిల్లులు సకాలంలో పూర్తిచేసేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైస్ మిల్లుల లక్ష్యాల పూర్తి పై అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైస్ డెలివరీ గడువులోగా అందించేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. 2024–25 వానాకాలం సాగు క్రింద జరుగుతున్న వరి పంట సాగు విస్తీర్ణం, రాబోతున్న ధాన్యం దిగుబడి తగిన విధంగా ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, జి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రాం పతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధి హామీ ఏపీఓల సంఘం



ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా డిఆర్డిఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంపత్ రావుని మర్యాదపూర్వకంగా ఉపాధి హామీ ఏపీఓల సంఘం ఆధ్వర్యంలో కలవడం జరిగింది. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం యొక్క జిల్లా అధ్యక్షులు మాలోతు రాజ, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సునీత రామయ్య పెద్ద బోయిన శ్రీనివాస్ సురేష్ సాలయ్య అనిల్ విజయలక్ష్మి సర్దార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకై పాటుపడాలి



పరకాల, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): బుధవారం స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కొరకై పాటుపడాలని మేము సైతం అంటూ ప్రజలు స్వచ్ఛందంగా కదిలి రావాలని కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ కోరినారు. ప్రతి ఇంటి ఆవరణలో ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల న్నారు పచ్ఛదనం పరిశుభ్రతతో పట్టణమంతా విరజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యవంతమైన పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వము కట్టుబడి ఉందన్నారు. దుర్వాసన రాకుండా మురుగునీళ్లు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు తీపించడం జరిగిందని, ఇంటింటికి చెత్త స్వచ్ఛ ఆటో లలో, ట్రాక్టర్లలో వేయాలని మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎండి షమీం, ఆర్పి జయప్రద, ఆశ వర్కర్ మార్తా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



హన్మకొండ, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్, అశోక్, శ్రీను, సదానందం, జనార్దన్, కొమురయ్య, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కేశోజు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలు బడిలో ఉండాలి.. వీధుల్లో కాదు

**స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ**

**మనం బాగుండాలంటే చుట్టూ సమాజం కూడా బాగుండాలి**

**చైల్డ్ కౌన్సిలర్ రజిని**

**గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి**

**జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య**





ములుగు, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): పిల్లలు బడిలో ఉండాలని వీధుల్లో కాదని వారు చదువుకుంటే మంచి పౌరులుగా నిలుస్తారని వారి జీవితంలో ఎదగాలంటే చదువు చాలా ముఖ్యమని ప్రాముఖ్యతను గ్రామ స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ అన్నారు.

బుధవారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో జిల్లా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య, గ్రామ కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సంధ్య మాట్లాడుతూ మనం బాగుండాలంటే మన చుట్టూ ఉన్న సమాజం కూడా బాగుండాలని అందుకోసమని గ్రామాల్లో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను అభివృద్ధి చేయడం వల్ల పిల్లల సమస్యలు సులువుగా తెలుస్తాయని వెంటనే వాటికి పరిష్కారం మార్గం చూసే విధంగా చూడొచ్చని తెలియజేశారు. ప్రస్తుతము ఇప్పుడున్న సమయంలో పిల్లలందరూ డ్రగ్ కు బానిసలు అవుతున్నారు. పాఠశాల వెళ్లే విద్యార్థులలో డ్రగ్స్ కి బానిసలు అయిన పిల్లలు ఉన్నారు. అందుకని తల్లిదండ్రులు పిల్లలను గ్రహించి ముందుగా జాగ్రత్తలు తెలియజేసి వారికి మంచి పౌరులుగా తీర్చే తీర్చే విధంగా తల్లిదండ్రులు ఆలోచించాలని, అదేవిధంగా వాళ్ళు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని వారికి చదువు ముఖ్యమని తెలియజేయడం జరిగింది. చైల్డ్ లైన్ కౌన్సిలర్ ఎం. రజిని మాట్లడుతూ బడి బయట పిల్లలు ఉన్న విషయము తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయండి అలా చేయడం వల్ల చెప్పిన వారి వివరాలు రహస్యంగా ఉండబడతాయి. మా సిబ్బంది వచ్చి అందుకు తగిన సపోర్టు వాళ్లకి ఇస్తారని చెప్పడం జరిగింది. నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలు ఎవరైనా కనిపిస్తే వెంటనే 1098 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వండి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి పోలు రాజు, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం, గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటితో చెరువులను నింపాలి

**కెనాల్ నీటి పారుదలపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి**

**కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్ ): గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు పెద్ద ఎత్తున చెరువుల్లోకి, కాలువల్లోకి వచ్చి చేరుతుందని అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు అప్రమత్తంగా ఉండి వరద నీటితో చెరువులన్నీ నిండే విధంగా జాగ్రత్తపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. బుధవారం బుద్దారం చెరువు నుంచి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కు, ఖిల్లాఘణపురం మండలంలోని వివిధ గ్రామాలకు వస్తున్న వరద నీటిని పరిశీలించారు. కాలువల్లో అక్కడక్కడ కంప చెట్లు పేరుకుపోవడంతో పాటు కాలువ లెవలింగ్ సమస్య ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేయించాలని వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. కాలువలు ఎక్కడైనా కోతకు గురైతే వెంటనే మరమ్మతు చేసి సాగునీటిని వృధా చేయవద్దని సూచించారు. బుద్దారం, బలిజపల్లి, జంగమాయపల్లి, పామిరెడ్డిపల్లి, సోలీపూర్, ఖిల్లాఘణపురం మండలంలోని వివిధ గ్రామాల శివారులోని సాగునీటి కాలువలను ఎమ్మెల్యే కాలినడకన, బైక్ పై వెళ్లి పరిశీలించారు. నీటిని కాపాడుకోవడం వల్ల రైతులకు రాబోయే రెండు పంటలకు ఎలాంటి సాగునీటి సమస్య ఉండదని పది రోజులు కష్టపడి సాగునీటిని చెరువుల్లోకి మళ్లిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు రమేష్ గౌడ్, వెంకటస్వామి, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్లు సతీష్, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ యాదవ్, విట్ట వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మపల్లి బాలు, చందు, చిట్యాల వెంకటయ్య, షషి తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలి...

వరద సమస్యను పరిష్కరించిన డీఎల్పిఓ...

కొత్తగూడెం: అధికారులు ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలని డిఎల్పి ఓ సుధీర్ అన్నారు .దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామంలో సుమారు 6, 7 సంవత్సరాల నుండి అపరిష్కృతంగా డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య ఉన్నదని ఆయనకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. గత నెల రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తూరుబాక గ్రామంలో ప్రతి ఇంటి ముందు వరద నీరు నిలబడి ఇంట్లోకి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. అనంతరం వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి జెసిబి ద్వారా పెద్ద కాలవను తవ్వినీ చారు. సమస్యపై సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ అధికారులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

కరీంనగర్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో, పట్టణాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈనెల 5వ తేది నుండి ఈ నెల 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

గ్రామస్థాయిలో ప్రతి ఇంట్లో కనీసం 6 మొక్కలు నాటాలని ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని క్లోరోస్కోప్ ద్వారా త్రాగునీటి పరీక్షలు చేసి నాణ్యమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం కేవలం 5 రోజుల పాటు కాకుండా నిరంతరం కొనసాగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మనం వాడుతున్న వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేస్తున్నప్పుడు అందరూ గ్రామ ప్రజలు గమనించాలి అని చెప్పారు. వర్షాకాలం లో శుభ్రమైన నీటిని వాడాలని కోరారు ఆ నీరు టెస్ట్ చేసి వాడాలని అని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటిని నిలువ చేయడం వల్లనే ఈ రోజు మనం నీటి కరువు రాకుండా చేయగలిగాం అని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి అని ప్రతి దానికి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడకుండా స్టీల్ బాటిల్ వాడకాన్ని పెంచాలి అని సూచించారు. తడి చెత్త పొడి చెత్త బాకెట్స్ ను సరిగా వాడి చెత్తను వేరు చేసి పర్యావరణాన్ని కపడచ్చు అని చెప్పారు. కుక్కల దాడి నుండి పిల్లలను కాపాడుకునేందుకు పిల్లల తల్లి తండ్రులు పిల్లలకి అవగాహన కల్పించుకోవాలని చెప్పారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలి అని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి మండల తహసీల్దార్ రాజేష్, మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ సిబ్బంది గ్రామ మహిళలు పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు ఘన సన్మానం

## జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్వినీ రాధ

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): చేనేత దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు జిల్లా మహిళా మోర్చా బిజెపి పార్టీ అధ్యక్షులు అశ్వినీ రాధమ్మ సన్మానం చేయడం జరిగింది. సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకోవాలని, అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేనేత కార్మికులు నిలవాలని, చేనేత కార్మికులందరికీ బీమా చేయించుకోవాలని, దేశం మొత్తం మీద టెక్స్ టైల్స్ పరిశ్రమల ద్వారా 45 కోట్ల మందికి పైగా ప్రత్యేకంగా ఉద్యోగాలను కల్పిస్తూ, ఎక్కువ మంది మహిళలకు వారి కుటుంబాలకు ఉపాధి కల్పించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. సన్మాన గ్రహీతలు జయమ్మ, తిరుపతమ్మ, శ్రీనివాసులు, రాధమ్మ, శేఖర్, బాలస్వామి, ఏ సునీత, ఉషన్న సునీత, పరిమళ, శ్రీనివాసులు, దోమ సరస్వతమ్మ, జయమ్మ, నరసమ్మ, స్టేట్ ప్రెసిడెంట్



శిల్పారెడ్డి ఆదేశాల మేరకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షురాలు ఆవుల కవిత, అమరచింత అధ్యక్షురాలు విజయలక్ష్మి, శైలజ, మహంకాళి, చంద్రమోహన్, చేనేత ప్రెసిడెంట్ కామా శ్రీనివాసులు, రామలింగం ఉపాధ్యక్షుడు, పారుపల్లి ఉషన్న, కోశాధికారి సంబారి, సత్యనారాయణ చేనేత సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష

## కృషి చేసిన ఏసీపీ.. ఇన్స్పెక్టర్లకు.. డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు

రామగుండం: హైదరాబాదులో రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నటువంటి గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ గార్లు గతంలో వీరు పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసులలో కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించి త్వరితగతికన కేసును పూర్తి సాక్షాధారాలతో గౌరవ కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది.

కేసులకు సంబందించిన వివరాలు:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేస్తున్న ఎం. రమేష్ గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఇన్స్పెక్టర్గా 2019 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో అతీ నినీ 293/19 బీ/ఐ 302 శ్రీజూఇ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం గౌరవ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. మంచిర్యాల జోన్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కె శశిధర్ రెడ్డి గతంలో కరీంనగర్ కమీషనర్ పరిధి ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో 1) అతీ నినీ 287/22 బీ:ఐ 302 శ్రీజూఇ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి మంచిర్యాల జోన్ శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మోహన్ 2020 సంవత్సరంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో అతీ నినీ 153/20 బీ/ఐ 302శ్రీజూఇ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి మంచిర్యాల జూన్ మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ 2018 సంవత్సరంలో నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో అతీ నినీ 82/18 బీ/ఐ 302 శ్రీజూఇ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

# ప్రమాదంలో రాష్ట్రానికి వన్నెతెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల

**– నడుములోతు నీళ్లలో పాలిటెక్నిక్ కళాశాల బేస్మెంట్**

**– రాజ భవన్ పై నీలి నీడలు**

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రానికి వన్నెతెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రమాదంలోకి రోడ్డు ఎత్తుగా వేయడం వలన వర్షపు నీరు నేల మాలిగలోకి, బేస్మెంట్ దగ్గర లోపలికి పోవడంతో కుంగిపోయే అవకాశం, చారిత్రాత్మక భవనం కూలిపోయే ప్రమాదం నెలకొంది. విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి వెళ్లిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పరిశీలించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా రాజభవనాన్ని రక్షించాలని ఐక్యవేదిక పోరాటం చేసి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకి వినతిపత్రం ఇచ్చి వారి ద్వారా ఆర్థిక శాఖకు ఎస్టిమేట్ పంపించడం జరిగింది. దానితో మాజీ మంత్రి 22 కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు టెండర్లు వేశారు. ప్రభుత్వం మారాక అవిరద్దు చేస్తూ కొత్త జీవో. బై నెంబర్ తో కొత్త జీవో తెచ్చానని ఎమ్మెల్యే మెగా రెడ్డి కూడా త్వరలో పనులు స్టార్ట్ చేస్తామని చెప్పారు, కానీ ఇంతవరకు



చేయకపోవడంతో రాజభవనము ప్రమాదంలో పడింది. కనుక వెంటనే పనులు మొదలుపెట్టి రాజ భవనాన్ని కాపాడి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెండవ ర్యాంకు తెచ్చుకున్న పాలిటెక్నిక్ కళాశాల ఈరోజు దినస్థితిలో ఉండి హాస్టల్లు లేక విద్యార్థులు వెనుతిరుగుతున్నా పట్టించుకోని నాధుడు లేక అల్లాడుతుంది. ఈ పరిస్థితికి కారణం పాలకులు అధికారులు అని ప్రజలు ఘంటాపదంగా చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, శివకుమార్, రమేష్, బాలు, గౌనికాడి యాదయ్య పాల్గొన్నారు వీటితోపాటు కళాశాల స్టాఫ్ తదితరులు పరిశీలించారు.

# ఆర్టీసి బస్సు నడిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 07 (తీన్మార్ న్యూస్): ఆయన ఒక ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవు. సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడు. విద్యార్థుల, ఉద్యోగుల ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీ బస్సులో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును ప్రారంభించారు. అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయన పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు. ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం ఒక్క నిమిషంలో పట్టణ మొత్తంలో హాట్ టాపిక్ గా మారిపోయింది. దాంతో డ్రైవింగ్ చేసే ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారు. ప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని వారు ఎమ్మెల్యేని అభినందించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల, సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

# దోమల పేరుతో దోపిడీ

హైదరాబాద్: దోమల నివారణే దోపిడీ మార్గంగా ఎంచుకున్న ఓ ఆఫీసర్ స్టోరీ ఇది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జలగలా పీడిస్తూ అక్రమార్జనే ధ్యేయంగా పని చేస్తున్న ఓ అవినీతి దోమ "మచ్చర్ కహానీ" ఇది. చేయని ఫాగింగ్ కు ఫ్యూయల్ (పెట్రోల్, డీజిల్) బిల్లింగ్స్ తో ప్రభుత్వ ఖజానాకు సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య గండి కొడుతున్నారు.

ఫాగింగ్ యూనిట్ల నుంచి బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ హూంకరిస్తున్న సీనియర్ ఎంటామలజిస్ట్ సంధ్య ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. మీరు ఏం చేస్తారో తెలీదు, నాకు మాత్రం డబ్బు ఇవ్వాల్సిందేనని ఆర్డర్ వేస్తున్నారు. ఆఫ్టాల్ మీరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. నా మాట వినకుంటే మిమ్మల్ని ఉద్యోగంలోంచి తీసేస్తానని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక ఆమె అడిగిన మొత్తాన్ని సమర్పించుకుంటున్నారు. గతంలో సంధ్యపై ఇలాంటి ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. వరంగల్ కార్పొరేషన్ లోనూ డీజిల్ అక్రమాలు, బెదిరింపుల కారణంగానే గతంలో సంధ్య సస్పెండ్ అయ్యారు. అయినా ఆమె తీరులో మార్పు లేదు. తాజాగా జీహెచ్ఎంసీలో ఆమె బలవంతపు వసూళ్లు తెరపైకి వచ్చాయి. సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య ఉద్యోగి నుంచి డబ్బులు తీసుకుంటున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయి.

- దోమల నివారణే దోపిడీ మార్గం
- జీహెచ్ఎంసీలో సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య లీలలు
- చేయని ఫాగింగ్ కు పెట్రోల్, డీజిల్ బిల్లులు
- ఫాగింగ్ యూనిట్ల నుంచి బలవంతపు వసూళ్లు
- ఒక్కో సర్కిల్ నుంచి రూ. 30వేలు వసూలు
- ఆమె పరిధిలో మొత్తం 9 సర్కిళ్లు
- ఎన్నికల సమయంలో 10 రోజుల్లో జీహెచ్ఎంసీ ఖజానాకు దాదాపు రూ. 2లక్షలు నష్టం
- ప్రతి నెల టార్గెట్ ఫిక్స్ చేసి ఏఈల నుంచి డబ్బులు వసూలు
- డీజిల్, పెట్రోల్ వాడకంలో కోత
- ఆ మొత్తాన్ని తన ఖాతాలో వేసుకుంటున్న ఆఫీసర్

# స్కూల్ బస్సు బోల్తా.. విద్యార్థులకు గాయాలు

హైదరాబాద్ : కాటేదాన్‌లోని ఓ ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల బోల్తా పడింది. బస్సులో ఉన్న కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మైలార్ దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.

వివరాల్లోకి వెళ్తే.. కాటేదాన్ టీఎన్‌జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్‌లో పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు సరైన రోడ్డు మార్గం లేదు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం పాఠశాల ముగిసే సమయంలో బస్సు డ్రైవర్ ఆదిల్ బస్సును పాఠశాల ఆవరణలోని ఓ ఎత్తయిన ప్రదేశంలో నిలిపాడు. అనంతరం బస్సుకు హ్యాండ్ బ్రేక్ వేసిన ఆదిల్.. బస్సు దిగి కిందకు వెళ్లాడు. కాసేపటికి విద్యార్థులు తమ ఇంటికి వెళ్లేందుకు ఆ బస్సు ఎక్కారు. అయితే, విద్యార్థులు ఆడుకుంటూ బస్సు హ్యాండ్ బ్రేక్‌ను తొలగించారు. దీంతో ఒక్కసారిగా బస్సు అతివేగంగా వెనక్కి వచ్చి, పార్కు చేసి ఉన్న ఓ ఇండికా కారును ఢీకొని బొల్తా కొట్టింది. బస్సులో ఉన్న విద్యార్థుల



కేకలు వేయడంతో వెంటనే స్పందించిన స్థానికులు.. పిల్లలను బయటకు తీశారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారని, అందులో పలువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కేంద్ర బడ్జెట్ కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్

**– ఈ నెల 9 నుంచి 14 వరకు దేశవ్యాప్త క్యాంపెయిన్**

**– సీడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు**

**– భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిమ్‌లను పరిష్కరించాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

హైదరాబాద్: మోడీ సర్కారు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజా, కార్మిక వ్యతిరేక బడ్జెట్ అనీ, అది కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టేలా ఉందని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీడబ్ల్యూఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు అన్నారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 9 నుంచి 14వరకు దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన ప్రచార క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ..నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయివేటీకరణను వేగం చేసిందనీ, దేశంలోని బొగ్గు గనులను వేలం వేస్తున్నదని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలోని 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా తెలంగాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటైందని చెప్పారు. అందులోని నిధులను పాలకులు వేరే అవసరాలకు మళ్లించారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల వేల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలోని ఖాళీలను భర్తీ చేయాలని




డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో ఉన్న 5 వేల కోట్ల రూపాయల నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా వైద్య పరీక్షలు, ట్రైనింగ్‌ల తదితర పథకాల పేరుతో దుబారా చేస్తున్నారని విమర్శించారు. దుబారాను ఆపకపోతే కార్మికుల సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు మాట్లాడుతూ బోర్డులో వేల కోట్ల రూపాయల నిధులున్నా కార్మికులకు ఇస్తున్న నష్టపరిహారాలను అధికారులు ఎందుకు పెంచడం లేదని నిలదీశారు. కార్మికులకు అమలు చేస్తున్న నష్టపరిహారాన్ని రెట్టింపు చేయాలని కోరారు. కార్మికులు బోర్డులో రిజిస్టర్ అయ్యేటప్పుడు జరిగే చిన్న చిన్న పొరపాట్లను కూడా బోర్డుకొచ్చి సరిచేసుకోవాలని చెప్పడం కార్మికుల సమయా న్ని వృథా చేయడమేనన్నారు. ఆ అధికారాన్ని ఎఎల్‌వోలకు ఇవ్వాలని కోరారు. కార్మిక శాఖ కార్యాలయాలు పైరవీకారులకు, బ్రోకర్లకు అడ్డాలుగా మారాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ముదాం శ్రీనివాస్, నాయకులు ఎల్క సోమన్న, రాజు, గాలన్న తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రజలకు షాక్.. నగరం లో ఇంటర్నెట్ బంద్

హైదరాబాద్ ప్రజలకు బిగ్ అలర్ట్. హైదరాబాద్ మహానగరంలో ఇంటర్నెట్ సేవలు బంద్ అయ్యాయి. అయితే హైదరాబాద్ మొత్తం నగరానికి ఇంటర్నెట్ సేవలు బంద్ కాలేదు కానీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం అంతరాయం ఏర్పడింది.

హైదరాబాద్ మహానగరవ వ్యాప్తంగా కరెంటు స్తంభాలపై ఉన్న కేబిల్స్ ను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించడం జరిగింది.

ఈ నేపథ్యంలోనే ప్రసార సేవలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు ప్రకటించారు. తమకు ఎలాంటి నోట్స్ ఇవ్వకుండానే ఫైబర్ కేబుల్స్ కట్ చేయడంతో హైదరాబాద్ మొత్తం ఇంటర్నెట్ అలాగే కేబుల్ టీవీ లు డౌన్ అయ్యాయని ఈ కేబుల్ ఆపరేటర్లు గగ్గోలు పెట్టడం జరుగుతుంది. మరోవైపు ఇంటర్నెట్ అలాగే



ఫైబర్ నెట్ ప్రొవైడర్స్ అసోసియేషన్ సభ్యులను కూడా తెలంగాణ విద్యుత్ శాఖ ఆఫీసులో చర్చలకు ఆహ్వానించారు.

# ముందుకు సాగని ఎయిర్ పోర్టు భూ సేకరణ

వరంగల్: మామునూరు విమానాశ్రయానికి కావాల్సిన భూ సేకరణ విషయంలో స్తబ్ధత నెలకొంది. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం మామూనూరులో ఎయిర్ పోర్ట్ స్థలం 693 ఎకరాలుండగా, మరో 253 ఎకరాలను గాడిపల్లి, గుంటూరు పల్లి గ్రామాల నుంచి 197 ఎకరాలు, నక్కలపల్లి గ్రామం నుంచి 149.36 ఎకరాలు, మామునూరు గ్రామం నుంచి 5 ఎకరాలను సేకరించనున్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసిన అధికారులు మొత్తం 233 మంది రైతుల నుంచి భూ సేకరణ చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉన్న భూ విలువకు.. బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల ధరలకు చాలా వ్యత్యాసం ఉండటంతో విమానాశ్రయ నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియపై స్తబ్ధత ఏర్పడింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం.. గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామాల్లో ఎకరం ధర కేవలం రూ.6లక్షల నుంచి 10లక్షల్లోపే నమోదై ఉండటం గమనార్హం. వాస్తవానికి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ఈ గ్రామాలలో భూముల ధరలు కోటిన్నర నుంచి రెండు కోట్ల వరకు కూడా పలుకుతున్నాయి. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూ సేకరణ చాలా సంక్లిష్టంగా మారే అవకాశం కనిపిస్తోంది. భూ బాధితులకు బహిరంగ మార్కెట్ ఆధారితంగా పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లుగా అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఎకరం భూమికి ఎంత చెల్లించవచ్చు అనే విషయంపై రెవెన్యూ అధికారుల నుంచి ప్రాథమిక నివేదిక కోరగా.. రూ.80 లక్షల నుంచి గరిష్ఠంగా కోటిన్నర వరకు చెల్లించవచ్చని రెవెన్యూ అధికారులు నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. అయితే అందరికీ ఒకేలా నష్ట పరిహారం ఉండాలని, అది కూడా రూ.2కోట్ల వరకు ఇవ్వాల్సిందేనని మూడు గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు పట్టుబడుతుండటం గమనార్హం. భూములు కోల్పోతున్న కొంతమంది రైతులు మాత్రం తమ భూమిని ఇస్తున్నందుకు విమానాశ్రాయ నిర్మాణం జరిగే సమీపంలోనే స్థలాలను చూపాలని కోరుతున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలపై రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదించే పనిలో ఉన్నారు. నగదు పరిహారం కోరే రైతులెంతమంది,? భూమి కావాలనే రైతు లెంతమంది? అనే విషయాన్ని ఇప్పటికే ఒక రిపోర్టును ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. భూములు కోల్పుతున్న రైతులు తమకు ప్రత్యామ్నాయంగా మామునూరు డెయిరీఫాం భూములు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే రైతులు మాత్రం తమకు గుంటూరు పల్లి గ్రామంలో కావాలనే డిమాండ్‌ను వినిపిస్తున్నారు. మూడు గ్రామాల్లో రైతులతో సభలు నిర్వహించిన అధికారులు.. వారిని ఒప్పించి భూమిని స్వాధీనం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై రైతుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి ఎక్కువ మంది రైతులు సానుకూలతను వ్యక్తం చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ఓరుగల్లు సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కీలకమైన ఎయిర్‌పోర్ట్ నిర్మాణం విషయంలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. భూ సేకరణ విషయంలో రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని సూచిస్తూనే, త్వరతగతిన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. మామూనూరు విమానాశ్రయానికి తొలి దశలో 253 ఎకరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) అధికారులతో గడిచిన కొద్ది నెలలుగా సంప్రదింపులు చేస్తోంది. తాము సూచించిన అదనపు భూమి కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలు మొదలు పెడతామంటూ ఏయిర్ పోర్టు అథారిటీ అధికారులు స్పష్టం చేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాసింది. ప్రస్తుత 1.8 కి.మీ రన్‌వేని 3.9 కి.మీకి విస్తరించడానికి వీలుగా భూ సేకరణ అవసరమని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఆపై బోయింగ్ 747 వంటి పెద్ద విమానాలకు కూడా మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు రావడానికి వెసులుబాటు దొరుకుతుందని స్పష్టం చేసింది. దీంతో ఏఏఐ సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూముల సేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి అందించాలని నిర్ణయించింది. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 950 ఎకరాలు కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) పేర్కొంది. మామూనూరులో ఇప్పటికే ఎయిర్ పోర్ట్ స్థలం 693 ఎకరాలుండగా, మరో 253 ఎకరాలను గాడిపల్లి, గుంటూరు పల్లి గ్రామాల నుంచి 197 ఎకరాలు, నక్కలపల్లి గ్రామం నుంచి 149.36 ఎకరాలు, మామునూరు గ్రామం నుంచి 5 ఎకరాలను సేకరించనున్నారు. మొత్తం 233 మంది రైతుల నుంచి భూ సేకరణ చేపట్టనున్నారు.

## హీరా గోల్డ్ కేసులో ముగిసిన ఈడి సోదాలు

హైదరాబాద్: హీరా గోల్డ్ కేసులో ఈడీ సోదాలు ముగిసాయి. సోదాల్లో 12 కొత్త లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు. 90 లక్షల నగదు, 25 కోట్ల విలువ చేసే బినామీ ఆస్తుల పేపర్ల సీజ్ చేసారు. నౌహీరా షేక్ పేరు మీదున్న 13 ఆస్తుల పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హీరో గోల్డ్ అధిపతి నౌహీరా షేక్ 400 కోట్ల వరకు అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. దేశవ్యాప్తంగా 60కిపైగా నౌహీరా పై కేసులు వున్నాయి. లోక్షా 72 వేల మంది బాధితుల్లో కేవలం 3 % మందికి మాత్రమే డిపాజిట్ దారులు నగదు వెనిక్కి ఇవ్వడానికి హీరా గోల్డ్ సంస్థ అంగీకరించింది. 5600 కోట్లలో కేవలం 317 కోట్లు క్లెయిమ్ చేసేందుకు నౌహీరా ముందుకు వచ్చింది. హీరా గోల్డ్ పై విచారణ కొనసాగుతోంది.

## వేగంగా అభివృద్ధి అవుతున్నహైదరాబాద్

సికింద్రాబాద్: దేశంలోని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. నగరంలో మౌలిక వసతుల కల్పన కోసం అందరూ కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరానికి స్థానికంగా ఆదాయం వస్తున్నప్పటికీ కేటాయింపుల్లో న్యాయం జరగడం లేదు కేటాయింపులు పెంచాలి. పాతబస్తీ తోపాటు బస్సులలో మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరము ఎంతైనా ఉంది. నగర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక విడుదల చేయాలని సీఎంను కోరారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. 15 తర్వాత నగరానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు.

## మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేదు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి: మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. హైదరబాద్ లో అసెంబ్లీ సీఎల్ పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక, మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కట్టింది, కూలింది కూడా వాళ్ల హాయాంలోనేనని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పోయి సెల్ఫీలు దిగి ఫోటోలకు ఫోజులిచ్చి వచ్చాడని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నిలువ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. లక్ష కోట్లు అడ్డంగా దోచి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయిందని, కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదన్నారు. ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని దోచిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. బావ, బామ్మర్ది ఢల్లీ?లో బీజేపీ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని, శ్రీరాంసాగర్‌లో ఇప్పటికే 40టీఎంసీలు నీళ్లు వచ్చాయని, మరో 35టీఎంసీల నీళ్లు వస్తే దిగువనున్న అన్ని ప్రాజెక్టులు నిండుతాయన్నారు. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల వల్ల మరో 2, 3రోజుల్లో గోదావరికి పెద్ద ఎత్తున వరద రాబోతుందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వారం, పదిరోజుల్లో పూర్తిగా నిండుతుందన్నారు. గతంలో కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లను మళ్లీ సముద్రంలోకి వదిలారని, ఇంజనీర్ల సూచనల మేరకే మా ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, మల్లన్నసాగర్ కోసం మామ, అల్లుడు కరీంనగర్ పొట్టకొట్టారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం నుంచి 90టీఎంసీల నీళ్లు ఎత్తిపోసి, మళ్లీ 40టీఎంసీలు సముద్రంలోకి




వదిలారన్నారు. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాల ఆయకట్టు కూడా రాలేదని, పదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారన్నారు. గంగుల కమలాకర్ లాంటి వాళ్లు చౌకబారు మాటలు బంద్ చేయాలని, రుణమాఫీపైన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో ఎగ్గొట్టిన రుణమాఫీ కోసం బీఆర్ఎస్ భవన్‌లో హెల్ప్‌లైన్లు పెట్టాలని, వడ్డీతో సహా ఇప్పుడు రైతులకు రుణమాఫీ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో మాత్రమే సంపూర్ణ రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ ఒక చరిత్ర అన్నారు. రుణమాఫీ వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పైన అన్నారు. వ్యవసాయం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72వేల కోట్లను కేటాయించామని, రైతు భరోసాతో పాటు పంటల బీమా కూడా అమలు చేస్తామని, సన్న వడ్లకు రూ.500బోనస్ ఇస్తామని వివరించారు.

## మెట్ పల్లి మునిసిపల్ లో స్వచ్ఛదనం పచ్చదనం

### ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
### ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి
### – రాణవేణి సుజాత సత్యనారాయణ

మెట్ పల్లి: మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వము స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా మంచిదని కొనియాడారు. ఇది ప్రజలు గ్రహించాలని మన ఇంటిని మనమే శుభ్రం చేసుకునే విధంగా, మన ఇంటి పరిసరాలలో ఆపరిశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించాలని, ఇంటి పరిసరాల లో ఇంటిలో చెత్తాచెదారాలు లేకుండా తొలగించి,ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి పరిసరాలను పరిశుభరాంగా ఉంచాలని పట్టణ ప్రజలని కోరారు. స్వచ్ఛదనము కార్యక్రమంలో అందరు పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగు మలేరియా లాంటి విషపూరితమైన రోగాలు వస్తునాయని, అవి రాకుండా ఉండాలంటే దోమలు పెరగకుండా నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. దీనికి మనం స్వచ్ఛదనం పచ్చదన కార్యక్రమంలో మన ఇంటి పరీసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పట్టణ ప్రజలకు వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, వాటిని నివారించే మార్గాన్ని చేపడుతున్నామని తెలిపారు. అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయమని మరియు కంపోస్ట్ ఉత్పత్తి చేయాలని, వీధులు మరియు బహిరంగ ప్రదేశంలో శుభ్రం ఉంచుకోవాలని ప్రతి ఇంటి వద్ద ఇంటింటికి మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి బదులు కాటన్ సంచులను లేదా గోనె సంచులను వాడాలని అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రానవేణి సుజాత సత్య నారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టి మోహన్, కౌన్సిలర్స్ భీమనాతి భవాని సత్యనారాయణ, ఓజ్జల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, డి ఈ టౌన్ ప్లాన్ ఆఫీసర్ , ఆర్ ఐ, హెల్త్ అసిస్టెంట్, మెప్మా టిఎంసి,, ఆర్ పి లు , అంగన్వాడీలు ఆశ వర్కర్లు, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 20 ఏళ్ల నుంచి తప్పించుకొని...

హైదరాబాద్: ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు ఒక వ్యక్తి సరికొత్త పంథాను ఆశ్రయించాడు. అపు తీసుకుని అప్పులు వాళ్లని తప్పించుకుని తిరగడం కంటే తాను పని చేస్తున్న బ్యాంకును మోసం చేసి డబ్బులు కొట్టేయాలని నిర్ణయించాడు. ఇందుకు తన బంధువులను వినియోగించుకున్నాడు. సుమారు రూ.50 లక్షల రూపాయలు రుణాన్ని బంధువులకు ఇప్పించిన సదరు ప్రబుద్ధుడు ఆ తరువాత నుంచి బ్యాంకు అధికారులకు కనిపించకుండా తిరుగుతూ వస్తున్నాడు. బ్యాంకు అధికారులు ఎంత ప్రయత్నించినా అతడి ఆచూకీని కనుగొనలేక పోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా అతడి ఆచూకీ కొన్నాళ్లపాటు లభించలేదు. తాజాగా అతడిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బ్యాంకు అధికారులు నుంచి తప్పించుకునేందుకు గెటప్‌లు మార్చినట్టు తేలింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన చలపతిరావు అనే వ్యక్తి 20 ఏళ్ల కిందట ఎస్‌బీఐ బ్యాంకులో రుణం తీసుకున్నాడు. 2002లో హైదరాబాద్‌లోని ఒక ఎస్‌బీఐ బ్రాంచ్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేసిన చలపతిరావు ఆ సమయంలోనే బ్యాంకు నుంచి డబ్బులు కొట్టేసేందుకు కీలక ప్రణాళిక రచించాడు. నకిలీ పత్రాలను సృష్టించి తన బంధువులు రూ.50 లక్షలు మేర రుణం బ్యాంకు నుంచి ఇప్పించాడు. ఆ తరువాత నుంచి రుణం తీసుకున్న వ్యక్తితోపాటు రుణం ఇప్పించిన చలపతిరావు కూడా కనిపించకుండా పోయాడు. దీంతో 2004లో నిందితుడిపై బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో సీబీఐ అధికారులు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి సదరు వ్యక్తి కోసం పోలీసులు వెతుకుతున్నారు. పోలీసులకు దొరకకుండా ఉండేందుకు చలపతిరావు సినీ ఫక్కీలో వ్యవహరిస్తూ వచ్చారు. రోజుకో గెటప్ వేసుకుని తిరుగుతూ 20 ఏళ్లుగా పోలీసులను బురిడీ కొట్టిస్తూ వచ్చారు. పేర్లు, వేషాలు మార్చుకుని తిరుగుతున్న చలపతిరావును జీ మెయిల్, ఫోన్ నెంబర్ల ఆధారంగా పోలీసులు ట్రాక్ చేసి గుర్తించారు. శ్రీలంకకు వెళ్లిపోతున్నట్టు గుర్తించిన పోలీసులు వెంటనే అప్రమత్తమ య్యారు. తమిళనాడులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకువచ్చి విచారిస్తున్నారు.

సైబర్ మోసాల్లో తొలి గంటే కీలకం

గత కొన్నాళ్లుగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు కీలక సూచన చేశారు. సైబర్ నేరాలు బారినపడి బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అండగా ఉంటూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే బాధితులకు కీలక సమాచారాన్ని అందించింది. నగదు పోగొట్టుకున్న వ్యక్తులు మొదటి గంటలోనే ఫిర్యాదు చేస్తే నేరగాళ్లకు ఆ సొమ్ము చేరకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. సైబర్ నేరానికి గురయ్యామని తెలిసిన వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఇదిలా, ఉంటే సైబర్ మోసాల్లో పోగొట్టుకున్న నగదును లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో రీఫండ్ చేస్తున్నారుర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు. మార్చి నుంచి జూలై మధ్య రూ.85.05 కోట్ల నగదను రీఫండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,449 కేసుల్లో బాధితులకు ఈ మొత్తాన్ని తిరిగి అందించింది.

## రుణమాఫీ కాలేదా-ఈ హెల్ప్ లైన్ కు కాల్ చేయండి

హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే రెండు విడతల నిధులు విడుదల చేసింది. రెండు లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15 లోగా మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పలు కారణాలతో రుణమాఫీ అందలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కాని రైతుల కోసం బీఆర్ఎస్ హెల్ప్ లైన్ ప్రారంభించింది.రైతు రుణమాఫీ అర్హత ఉన్నా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ చేస్తామని చెప్పి. ఎనిమిది నెలలు గడిచినా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీ జరగని రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున హెల్ప్లైన్ అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. 83748 52619 నంబర్కు ఫోన్ చేసి రైతులు వివరాలు చెప్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రుణాలు మాఫీ జరిగేలా చూస్తామని నిరంజన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది రైతులు ఉన్నారని నిరంజన్ రెడ్డి లెక్కలు చెప్పారు. ఇప్పటివరకూ 16 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతు రుణమాఫీకి మొదట రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పి తర్వాత రూ.30 వేల కోట్లకు తగ్గించారని, బడ్జెట్లో రూ.25 వేల కోట్లు మాత్రమే కేటాయించారని వివరించారు. రుణమాఫీ కోసం రైతు బంధును నిలిపివేసారని విమర్శించారు.

కాంగ్రెస్ అమలు చేస్తామన్న రైతు భరోసా కోసం ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. ఇప్పటివరకూ రైతు భరోసాపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ హాయంలో కేవలం రైతుబంధు కోసమే సీజన్ కు రూ.7,500 కోట్ల నిధులు ఖర్చు పెట్టామని చెప్పారు. 2014-18 మధ్య రూ.లక్ష లోపు రుణమాఫీ చేస్తేనే రూ.16 వేల కోట్లు ఖర్చయిందన్నారు. కానీ, కాంగ్రెస్ రూ.లక్షా 50 వేల వరకు రుణమాఫీ చేశామని చెప్తున్నప్పటికీ.. కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చయిందని వివరించారు. ప్రభుత్వం నిబంధనల పేరుతో అర్హత ఉన్న అనేక మంది రైతులకు రుణమాఫీ చేయకుండా అనర్హులను చేసారని మండిపడ్డారు.

## డైమండ్ ఫ్యాక్టరీకి 10 రోజుల సెలవులు

ముంబై: ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వజ్రాల కంపెనీ కిరణ్ జెమ్స్ ఉత్పత్తిని నిలిపివేసింది. ఈ మేరకు ఆగస్టు 17 నుంచి 27 వరకు తమ ఉద్యోగులకు తప్పనిసరి సెలవు ప్రకటించింది. గుజరాత్‌లోని ఈ డైమండ్ సంస్థ 50,000 మంది సిబ్బందికి 10 రోజుల సెలవు ప్రకటించింది. కిరణ్ జేమ్స్ అనే డైమండ్ సంస్థ తన 50,000 మంది ఉద్యోగులకు 10 రోజుల సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. వజ్రాల ఉత్పత్తిని నియంత్రించేందుకు వీలుగా ఈ సెలవులు ఇచ్చినట్టుగా కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గడంతో, దేశంలో వజ్రాల వ్యాపారుల స్టాక్ పెరిగింది. ప్రపంచంలోని అతిపెద్ద సహజ వజ్రాల తయారీదారుగా, పాలిష్ చేసిన వజ్రాల అతిపెద్ద ఎగుమతిదారుల్లో ఒకటైన కిరణ్ జెమ్స్ ఆగస్టు 17 నుంచి 27 వరకు తమ ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అమెరికా, జీ7 సభ్య దేశాలు రష్యా నుంచి వజ్రాలపై ఆంక్షలు విధించాయి. ఆ దేశాల ఈ నిర్ణయం భారత వజ్రాల పరిశ్రమపై పెను ప్రభావం చూపిందని అంటున్నారు. వజ్రాల పరిశ్రమకు ఇప్పుడు గడ్డు సమయంగా మారింది. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా పాలిష్ చేసిన వజ్రాలకు డిమాండ్ లేదు. అందుకే వజ్రాల ఉత్పత్తిని నియంత్రించేందుకు పది రోజుల సెలవు ప్రకటించినట్టుగా కిరణ్ జెమ్స్ ఛైర్మన్ వల్లభాయ్ లఖానీ తెలిపారు. కంపెనీ చరిత్రలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇదే తొలిసారిగా చెప్పారు. అంతర్జాతీయంగా బ్యాండెడ్ వజ్రాల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో వజ్రాల కంపెనీలు నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడుతున్నాయని లఖానీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పాలిష్ చేసిన వజ్రాల ధర పడిపోయిందని, వజ్రాల తయారీదారులు తమ వ్యాపారాలను నిర్వహించడం కష్టంగా మారిందని ఆయన అన్నారు. సరఫరాను నియంత్రిస్తే డిమాండ్ పెరిగి పరిశ్రమకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నట్టుగా చెప్పారు. సాధారణంగా దీపావళి సందర్భంగా డైమండ్ ఫ్యాక్టరీలకు సుదీర్ఘ సెలవులు ఉంటాయి. 17,000 కోట్ల వార్షిక టర్నోవర్‌తో కిరణ్ జెమ్స్, ప్రపంచంలోని ప్రముఖ వజ్రాల కంపెనీలలో ఒకటైన డి బీర్స్‌కు చెందిన సైట్ హోల్డర్‌లలో ఒకరు.

## బంగ్లాదేశ్‌లో పరిణామాలపై భారత్ పూర్తి స్థాయిలో దృష్టి

ఢాకా: పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో ఏర్పడిన సంక్షోభం కారణం మన దేశంలో ఉత్పన్నయ్యే పరిణామాలు, బంగ్లాదే?శ్‌లో ఉన్న భారతీయుల భద్రత, అవసరమైతే వారిని స్వదేశానికి తీసుకు రావడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర విదేశాంగ మంత్రి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పాటు దాదాపుగా అన్ని పార్టీల నుంచి ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై భారత్ పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిందని ప్రస్తుతం భారత్‌కు ఎలాంటి సమస్యలు రావని భావిస్తున్నట్లుగా కేంద్ర మంత్రి చెప్పారు. బంగ్లా సరిహద్దుల్లో ఇప్పటికే పూర్తి స్థాయిలో చెక్ పోస్టులు ఇతర భద్రతా ఏర్పాట్లు ఉన్నాయని ఆల్ పార్టీ నేతలకు కేంద్ర విదేశాంగ మంత్రి చెప్పారు. ఇప్పటి వరకూ బంగ్లాదేశ్‌లో పన్నెండు నుంచి పదమూడు వేల మంది వరకూ భారతీయులు ఉంటారని అంచనా వేశారు. ప్రస్తుతానికి వారిని తరలించాల్సినంత ఘోరమైన పరిస్థితులు లేవని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది కానీ.. భారతీయులకు వచ్చిన సమస్యలేమీ లేవని చెబుతున్నారు. ఘర్షణలు ప్రారంభమైన తర్వాత ఎనిమిది వేల మంది విద్యార్థులు బంగ్లాదేశ్ నుంచి తిరిగి వచ్చారు. షేక్ హసీనా విషయంలో ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ విషయంలో విదేశాంగ మంత్రిని ఆయన మూడు కీలక ప్రశ్నలు వేశారు. బంగ్లాదేశ్‌లో ఏర్పడిన సంక్షోభంలో విదేశీ శక్తుల హస్తం ఉందా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ మీద భారత్ దీర్ఘ కాలిక ప్రణాళిక, బంగ్లాదేశ్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వం విషయంలో మన వ్యూహం ఏమిటి వంటి అంశాలపై రాహుల్ గాంధీ జైశంకర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇతర పార్టీల నుంచి హాజరైన వారు కూడా పలు సందేహాలకు సమాధానాలు తతెలసుకున్నారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితుల షేక్ హసీనా దేశం విడిచి వెళ్లాల్సి వచ్చింది. మా ప్రభుత్వం అవగాహన చేసుకుని ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేం అండగా ఉంటామని జేడీ యూ తెలిపింది. సమావేశం జరిగిన తీరు పట్ల విపక్ష పార్టీలన్ని సంతృప్తి చెందాయి. బంగ్లాదేశ్ అంశంపై పార్లమెంట్ లో చర్చ జరపాలని విపక్షాలు కోరలేదని.. కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

# పూర్తి స్థాయి జాతీయ పార్టీగా బీజేపీ...

హైదరాబాద్: మన లోక్ సభ ఎన్నికల ఫలితాలు సమీక్షిస్తుంటే.. 303 సీట్ల నుంచి 240 కి పడిపోవడం వల్ల బీజేపీ పూర్తిగా దెబ్బతిన్నదన్న భావన మీడియాలో వస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలిందా? అని విశ్లేషిద్దాం.. 63 సీట్లు కోల్పోయి.. ఓట్లు మాత్రం 0.7 శాతం మాత్రమే కోల్పోయింది. 2019 తో పోల్చితే.. 2024లో 9 రాష్ట్రాల్లో ఓటింగ్ శాతం పెంచుకోగలిగింది..తెలంగాణ , ఏపీ, పంజాబ్, తమిళనాడు , ఒడిశాలో గణనీయంగా ఓట్ల శాతాన్ని బీజేపీ పెంచుకోగలిగింది. సీట్లు కొన్నింట్లో గెలవగలిగింది.. మిగతా వాటిల్లో కాదు.. ఏపీలో టీడీపీ, జనసేన వల్ల బీజేపీకి ఓట్లు వచ్చాయి. తెలంగాణలో స్వతంత్రంగా ఎదిగింది. ఒడిశాలో అయితే గవర్నమెంట్ ను ఫాం చేయడం విశేషం. ఆంధ్రాలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయించింది. తెలంగాణలో 35 శాతం సీట్లు సంపాదించింది. గతంలో 19.5 శాతం మాత్రమే కావడం గమనార్హం. నరేంద్ర మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ - ఎన్డీఏ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఈసారి 400 కుపైగా సీట్లు సాధిస్తామని కూటమి నేతలు పదే పదే ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇక బీజేపీ సొంతంగానే 370 సీట్లలో ఘన విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు ప్రచారం చేశారు. అయితే ఫలితాల వరకు వచ్చేసరికి మాత్రం.. బీజేపీ ఆ స్థాయి దూకుడును ప్రదర్శించలేకపోయింది. ఈ క్రమంలోనే బీజేపీ సొంతంగా లోక్‌సభలో మెజార్టీ మార్కును అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ కూటమిలోని పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటివరకు బీజేపీకి కంచుకోటగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాల్లో ఈసారి ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఇక గత 2 ఎన్నికల్లో దక్షిణాదిలో ఒక్క కర్ణాటక తప్ప మిగిలిన రాష్ట్రాల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయిన బీజేపీ.. ఈసారి మాత్రం బాగా మెరుగైంది. కర్ణాటకలో ఉన్న 28 స్థానాల్లో 16 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతుండగా.. మిత్రపక్షం జేడీఎస్ పార్టీ అభ్యర్థులు 2 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ గతం కంటే ఎక్కువ సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది. 2019 లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి దానికి రెట్టింపు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. తెలంగాణలోని 17 స్థానాల్లో బీజేపీ 8 నియోజకవర్గాల్లో తన హవా కొనసాగిస్తోంది. కేరళలో బోణీ కొట్టిన కమలం పార్టీ రెండు స్థానాల్లో తన ఆధిక్యాన్ని కొనసాగించింది,

# ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారత్ థర్డ్ పొజిషన్

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం.. దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టింది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో అనేక రంగాలు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో తయారీ రంగంలో శక్తివంతంగా మార్చేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది.. దీనికి తగినట్లుగా.. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద మేకిన్ ఇండియా నినాదాన్ని తీసుకువచ్చి.. దాని కోసం అన్ని రకాలుగా సహాయ సహకరాలను అందిస్తోంది.. ఈ చొరవకు తగినట్లు ఎలక్ట్రానిక్స్ స్వదేశీ ఉత్పత్తులు కూడా పెరిగాయి.. ఇంకా ఎగుమతి చేయడమే కాదు.. ప్రపంచంలో ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఎగుమతి చేసే దేశాలలో భారత్ అగ్రస్థానంలో ఉండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది..ఇటీవల కాలంలో భారత్ లో ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తితో పాటు ఎగుమతి కూడా భారీగా పెరిగింది.. భారతదేశంలో ఐఫోన్ మ్యానుఫాక్చరింగ్ సైతం చేస్తుండటం.. ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీతో ప్రపంచ మార్కెట్‌లో భారీ డిమాండ్ నెలకొంది.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు, యాపిల్ (ఐఫోన్), మొబైల్ ఫోన్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. భారతదేశం నుండి యాపిల్ ఐఫోన్ ఎగుమతుల పెరుగుదల కారణంగా, ఎలక్ట్రానిక్స్ 2024-25 (ఈజ25) ఏప్రిల్-జూన్ త్రైమాసికం (ఖ1) చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 10 దేశాల ఎగుమతులలో భారతదేశం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది.. కేవలం ఇంజనీరింగ్ వస్తువులు.. పెట్రోలియం ఉత్పత్తులు మాత్రమే అధిక ర్యాంక్‌లో ఉండగా.. 2023-24 (ఈజ24) అదే త్రైమాసికంలో ఎలక్ట్రానిక్స్ రంగం నాల్గవ స్థానాన్ని ఆక్రమించింది. వాణిజ్య విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 22 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఈజ25) క్యూ1 ముగింపులో వి8.44 బిలియన్లకు చేరుకుంది. ఈ క్రమంలో అశ్విని వైష్ణవ్ కీలక ట్వీట్ చేశారు. భారత్ ఎలక్ట్రానిక్స్ ఎగుమతి ఇప్పుడు టాప్ 3లో ఉందని పేర్కొన్నారు. మేకింగ్ ఇన్ ఇండియా.. ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేస్తుందంటూ పేర్కొన్నారు. ప్రధాని మోదీ కూడా స్పందించారు.

అశ్విని వైష్ణవ్ ట్వీట్ కు రిట్వీట్ చేసిన ప్రధాని మోదీ.. ఇది నిజంగా ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్‌లో భారతదేశం నైపుణ్యం మా వినూత్నమైన యువశక్తి ద్వారా ఆధారితమైనది. సంస్కరణలు, ప్రోత్సాహంపై మా ప్రాధాన్యతకు ఇది నిదర్శనం మేక్ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. రానున్న కాలంలోనూ ఇదే జోరును కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

# వయనాడ్ లో దొంగల స్వైర విహారం

తిరువనంతపురం: కేరళలోని వాయనాడ్‌లో ప్రకృతి విపత్తు కారణంగా వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ చాలా మంది ఆచూకీ దొరకడం లేదు. తమ వారి కోసం కుటుంబ సభ్యులు ఇంకా గాలిస్తూనే ఉన్నారు. 200 మంది ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు. దీంతో తమ వారు ఎక్కడున్నారో.. ఎలా ఉన్నారో అని ఆవేదన చెందుతున్నారు. ఇక చనిపోయిన వారి బంధువులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. ఇంకోవైపు స్థానిక అధికారులు, ఆర్మీ సంయుక్తంగా సహాయ చర్యలు చేపడుతు న్నారు. ఇలా ఎవరి పనిలో వారు ఉండగా, ఇదే సమయంలో బాధితులు కొత్త సమస్య ఎదుర్కొంటున్నారు. వాయనాడ్ ప్రాంతంలో ప్రస్తుతం దొంగలు చెచ్చిపోతున్నారు. బాధితులు వదిలేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. కొండచరియలు విరిగిపడిన తర్వాత కొంత మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారి ఇళ్లలోని సామగ్రి అలాగే ఉంది. ఇది గమనించిన దొంగలు వాటిని టార్గెట్ చేశారు. రాత్రి సమయంలో అక్కడకు చేరుకుని వారి నివాసాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా కొందరు బాధితులు వారి ఇళ్లకు వెళ్లి చూడగా సామగ్రి లేకపోవడం గుర్తించారు. దీంతో రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్షించాలని బాధితులు కోరుతున్నారు. కొండచరియలు విరిగిపడిన సమయంలో ప్రాణాలు కాపాడుకునేందుకు చాలా కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాయి. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. వారం తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు వచ్చి చూడగా ఇళ్లలోని సామగ్రి కనిపించకపోవడంతో షాక్ అవుతున్నారు. ఇళ్ల తలుపులు పగులగొట్టి ఉన్నాయని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తాము ఉంటున్న రిసార్టులో గదిని కూడా దొంగలు టార్గెట్ చేశారని పేర్కొంటున్నారు. దుస్తులు, డబ్బులు ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు వాయనాడ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. చూరల్మల, మండక్కై సహా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు గస్తీ పెంచారు. రాత్రి వేళల్లో విపత్తు ప్రాంతాల్లో బాధితులు లేని ఇళ్లలోకి ప్రవేశించేవారిపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారి తెలిపారు. రాత్రి వేళల్లో పోలీసుల అనుమతి లేకుండా రెస్క్యూ ఆపరేషన్ పేరుతోగానీ, మరేదైనా ప్రభావిత ప్రాంతాల్లోకి లేదా ఇళ్లలోకి ఎవరినీ అనుమతించమని పేర్కొన్నారు. దొంగతనాల నేపథ్యంలో పోలీసులు చూరల్మల, మండక్కై సహా విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో అనుమానితులపై నిఘా పెట్టారు. ఇప్పటికే కొంత మందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు దొంగల భయంతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లినవారు తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారు. ఇంకా అక్కడే ఉంటే తమ ఇళు గుల్ల అవుతాయని భయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా మంది తిరిగి వస్తున్నారు. ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు.

# జీరో టిక్కెట్ తో మోసాలు

హైదరాబాద్: లంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా నడుస్తోంది. ఆరు నెలలుగా ఈ పథకం ఎలాంటి అంతరాయం లేకుండా అటు ప్రభుత్వానికి కూడా ఆదాయం పెంచుతూ ఊరటనిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో బస్సులలో మామూలు కన్నా ఆక్యుపెన్సీ పెరిగిందని అధికారులు చెబుతున్నారు. అలాగే ఆర్టీసీ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సంస్థ ఆదాయాన్ని పెంచుకుంటోంది. దీనితో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా భారం పడలేదని అంటున్నారు. మొదట్లో ఈ పథకం అమలు చేయడంలో ఉన్న లోటుపాట్లను సరిచేయడానికి ఆర్టీసీ అధికారులు జీరో టిక్కెట్లు కూడా జారీ చేస్తున్నారు. ఉచిత ప్రయాణం చేసే ప్రతి మహిళకూ జీరో టిక్కెట్లను కొట్టడం ద్వారా ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపించే అవకాశం లేదు. దీనితో ఏ రోజుకారోజు ఎంత మంది తిరిగారో వారిపై ఎంత ఆదాయం అనేది జీరో టిక్కెట్ల ద్వారా ప్రభుత్వాని? తెలుస్తుంది. అయితే దీనిని తనకు అనుకూలంగా మార్చుకున్నారు కొందరు కండెక్టర్లు. అసలే అంతంత మాత్రంగా వస్తున్న ప్రభుత్వాదాయానికి ఏకంగా గండిపెట్టేందుకు యత్నిస్తున్నారు. జీరో టిక్కెట్లు కేవలం ఆడవారికి మాత్రమే ఇవ్వాలి. అయితే నిబంధనలకు విరుద్ధంగా మగవారి వద్ద డబ్బులు తీసుకుని జీరో టిక్కెట్లు ఇస్తున్నారు కండెక్టర్లు. బస్సు ప్రయాణంలో అవన్నీ పట్టించుకోరు కదా ప్రయాణికులు అనుకుంటే పొరపాటే. కొందరు మాత్రం తాము చెల్లించిన డబ్బుకు సరిపడ టిక్కెట్ లో ఉందా లేదా అని చూసుకుంటారు. ఇదేంటని ఎవరైనా కండెక్టర్ ను నిలదీస్తే..సారీ పొరపాటున ఇచ్చానని మళ్లీ వాళ్లకు మామూలు టిక్కెట్లు ఇస్తున్నారు. ఇదంతా దొరికితే దొంగ లేకుంటే దొర అన్న రీతిగా కండెక్టర్లు యథేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా బొక్క పెడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ లో ఓ వ్యక్తికి ఇలాంటి అనుభవమే ఎదురయింది. దానితో కండెక్టర్ ను గట్టిగా నిలదీసేసరికి పొరపాటున ఇచ్చామని ఆ టిక్కెట్ రిటర్న్ తీసుకుని మామూలు టిక్కెట్ ఇష్యూ చేశాడు ఆ కండెక్టర్. మొత్తానికి ఈ వార్త ఆర్టీసీ అధికారులకు ఎట్టకేలకు చేరింది. దానితో మగవారి టిక్కెట్లను కూడా బస్సు ఆపి చెకింగ్ చేస్తున్నారు. గతంలోనూ ఆర్టీసీ బస్సు కండెక్టర్లపై చిల్లర తిరిగి ఇవ్వరని, ఒక్కో టిక్కెట్ పై పావలా, అర్థ రూపాయిలను చిల్లర లేదంటూ జేబుల్లో వేసుకునేవారు. దీనితో ప్రతి రోజూ చిల్లర సమస్యతో ఆర్టీసీ అధికారులు రౌండ్ ఫిగర్ చేసి టిక్కెట్ అమ్మకాలు కొనసాగించారు. చిల్లర సమస్య తీరడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు జీరో టిక్కెట్ల అంశంలో ఇప్పటిదాకా జరిగిన స్కామును బయటకు తీసే పనిలో ఉన్నారు ఆర్టీసీ అధికారులు.

# సభ్యత్వాల రద్దు సాధ్యమేనా..?

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఇటీవల వాడీ వేడిగా జరిగాయి. ప్రతీరోజు సభలో యుద్ధ వాతావరణమే కనిపించింది. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోయినా.. ఆ పార్టీ తరఫున కేటీఆర్, హరీశ్‌రావు అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించారు. ఇక అధికార పార్టీ కూడా ఆ ఇద్దరితోపాటు కేసీఆర్‌ను టార్గెట్‌గా చేసుకుని దీటుగా వ్యవహరించింది. గత ప్రభుత్వ వైఫల్యాలను సభలోనే ఎండగట్టింది. దీంతో సభలో ప్రతీ చర్చ సందర్భంగా మాటల తూటాలు పేలాయి. ఇక చివరి రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సభలో మాట్లాడిన భాష, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు రచ్చకు దారితీశాయి. ఇదిలా ఉంటే.. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తరచూ పోడియం వద్దకు వెళ్లి అడ్డుకోవడం, నిరసన తెలుపడం అధికార పక్షానికి చికాకు తెప్పించింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సభలో కొందరు బీఆర్ఎస్ లీడర్లు సభా నిబంధనలను ఉల్లంఘించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరడజను మంది సభ్యత్వాలను రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ కామెంట్ గులాబీ లీడర్లలో గుబులు పెట్టిస్తోంది. సీఎం టార్గెట్ చేసిన ఆ అరడను మంది ఎమ్మెల్యేలు ఎవరు.. ఎవరెవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు.. పదే పదే పోడియం వద్దకు వెళ్లి, విమర్శలను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఎవరు? అన్న చర్చ ఇటు బీఆర్ఎస్‌లో.. అటు తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోంది. విపక్ష సభ్యులను భయపెట్టేందుకే సీఎం అలా మాట్లాడారా? లేక నిజంగానే ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేస్తారా? అన్న ఉత్కంఠ నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సభ్యత్వాలను రద్దు చేయాలని స్పీకర్ భావిస్తే, ముందుగా సభ్యత్వ రద్దు వేటు పడేది ఎవరిపై..! ఆ ఆరుగురు ఎవరు? కసరత్తు ఏ విధంగా ఉంటుందనే చర్చ గులాబీ లీడర్లలో మొదలైంది. మరోవైపు సభ్యరత్వం రద్దు తర్వాత ఎలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు సరైన ఆధారాలు చేతికి వచ్చిన తర్వాత సమయం, సందర్భం చూసుకుని వేటు వేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి అసెంబ్లీలో (2014?18) నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలను అప్పటి స్పీకర్ మధుసూదన చారి రద్దు చేశారు. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్ ప్రస్తావించారు. గతంలో ఉన్న సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని రూల్స్‌ను అతిక్రమించిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని సీఎం ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సూచించారు. గతంలో రద్దు జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం కూడా ఆ అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది డిసెంబర్‌లో 6 రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 9 రోజులపాటు సెషన్స్ నడిచింది. ఈ రెండు సమావేశాల్లోనూ కొందరు బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనపై విమర్శలున్నాయి. సభా నియమాలను ఉల్లంఘిస్తూ పదే పదే పోడియం వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, సమయం వృథా చేయడం, అరుపులు, కేకలతో సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా నిర్వహించిన బడ్జెట్ సమావేశాల్లోనూ సదరు ఎమ్మెల్యేల తీరు అదే విధంగా ఉన్నట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ జాబితాలో కొత్తగా ఎన్నికైన ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు కొందరు సీనియర్ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే..సభలో విపక్ష ఎమ్మెల్యేల ప్రవర్తనపై పూర్తి ఆధారాలు సేకరించే పనిలో అధికార పార్టీ ఉంది. ఏయే రోజుల్లో ఎవరు ఎలా వ్యవహరించారు? ఏ విధమైన భాష వాడారు? అనే సాక్ష్యాలను సేకరిస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి సభా కార్యక్రమాలు సాగుతున్నంత సేపు లైవ్ టెలికాస్టింగ్ సహజంగా ఉంటుంది. నిరసనలు, స్లోగన్స్, పోడియం ముట్టడించిన దృశ్యాలు మాత్రం లైవ్‌లోకి వెళ్లకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పోడియం వద్దకు వచ్చే ప్రతి ఎమ్మెల్యే కదలికలనూ చిత్రీకరించేందుకు ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఆ కెమెరాల్లో రికార్డయిన విజువల్స్‌ను ప్రస్తుతం సేకరిస్తున్నట్టు తెలిసింది. సభలో ఉపయోగించిన పరుష పదాలు సైతం కెమెరాల్లో రికార్డు అయినట్టు సమాచారం. వాటన్నింటినీ సమయం, సందర్భం ప్రకారం బహిర్గతం చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కొందరు ఎమ్మెల్యేలు సభలో ప్రవర్తిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పక్షం నుంచే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సభా సంప్రదాయాలను ఉల్లంఘించొద్దని పదేపదే సూచించినా కొందరు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. దూకుడుగా ప్రవర్తిస్తున్న కొత్త ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయాల్సిన మాజీ మంత్రులు మౌనంగా ఉంటున్నారు. కొన్ని సార్లు సదరు ఎమ్మెల్యేలను ఎంకరేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే కొత్త ఎమ్మెల్యేలు సభలో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని టాక్ ఉంది.

# చక్రం తిప్పేస్తున్న పొంగులేటీ

ఖమ్మం: ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ సీనియర్ నాయకురాలు. తొలి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న సురేఖ మధ్యలో పార్టీ మారినా? కాంగ్రెస్‌లో తానే సిన్సియర్ లీడర్ అని భావిస్తుంటారు. ఇక జిల్లాలో తన మాటే చెల్లుబాటు కావాలన్నట్లు సురేఖ రాజకీయం చేస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉండగా, జిల్లాలో మంత్రి సురేఖ చక్రం తిప్పారు. ఇక వైఎస్ మరణాంతరం పార్టీలు మారినా? 2018 ఎన్నికలకు ముందు సొంత గూటికి చేరారు సురేఖ. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిలిచి?. మరోసారి మంత్రి పదవి చేపట్టారు. ఇంతవరకు అంతా తాను అనుకున్నట్లే చక్రం తిప్పిన సురేఖ ఈ మధ్య తన మాట చెల్లుబాటు కావడం లేదని ఫీల్ అవుతున్నారట? జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించడం? అంతా ఆయన అనుమతి ప్రకారమే నడుచుకోవాలని సీఎం సూచించడంతో సురేఖ చేతులు కట్టేసినట్లైందని చెబుతున్నారు ఆమె అనుచరులు. తన సొంత నియోజకవర్గానికి సంబంధించిన నిర్ణయాలను కూడా తాను స్వయంగా తీసుకోలేకపోవడం వల్ల రాజకీయంగా నష్టం జరుగుతోందని మంత్రి సురేఖ ఆందోళన చెందుతున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధిలో తన ప్రమేయం తగ్గిపోతుందని మంత్రి సురేఖ మదనపడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదేవిధంగా తన నియోజకవర్గానికి చెందిన మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్‌లో చేరిన విషయం తనకు తెలియజేయలేదని మంత్రి బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో మంత్రి సురేఖ ఫోన్‌లో వాదులాటకు దిగడం ఆ మధ్య వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తాను మంత్రిగా పనిచేస్తుండగా, తన జిల్లా.. తన నియోజకవర్గంలో తన ప్రమేయం లేకుండా నిర్ణయాలు జరిగిపోతుండటమే మంత్రి సురేఖకు అసంతృప్తికి గురిచేస్తోందని చెబుతున్నారు. అదేవిధంగా ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో కొన్ని టెండర్ల వ్యవహారంలోనూ తమకు సమాచారం లేదని మంత్రితోపాటు, కొందరు ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న పొంగులేటికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించినా.. తమ అభిప్రాయాలు కూడా తెలుసుకుంటే బాగుండేదని? మంత్రులు, ఎమ్మెల్యేలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చించుకుంటున్నట్లు చెబుతున్నారు. జిల్లాలో అందరూ సీనియర్లే కావడం? పైగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నేరుగా సంబంధాలు ఉండటంతో ఎవరూ ఈ విషయంలో బహిరంగ వ్యాఖ్యలు చేయనప్పటికీ? మంత్రి పొంగులేటి తమను కలుపుకుని వెళితే ఇంకా బాగుంటుందని చెప్పుకుంటుండటమే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రులు, ఎమ్మెల్యేల ఆవేదన ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి దృష్టికి వెళ్లిందో? లేదో? కానీ, ఉమ్మడి వరంగల్‌లో ఏ ఇద్దరు కాంగ్రెస్ నేతలు కలిసినా ఇదే విషయం చర్చించుకుంటున్నట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రుల అసంతృప్తిని ఎలా సరిదిద్దుతారనేది ఆసక్తికరంగా మారింది.

# థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ... అయినా ముగ్గురు మౌనం

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలోనూ మంత్రులుగా పనిచేసిన అనుభవం వారిది. రాష్ట్రంలో అన్ని విషయాలపై సమగ్ర అవగాహన ఉన్న నేతలు. కానీ ఎందుకో ఇప్పుడు ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. మరీ ముఖ్యంగా అసెంబ్లీలో కొందరు సీనియర్ తీరును చూసి కాంగ్రెస్ కార్యకర్తలే ఆశ్చర్యపోతున్నారు. వాగ్ధాటిలో తిరుగులేని నేతలు? ఇలా మౌనమునుల్లా మారిపోయేరేంటి? అని చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేలు సైతం మంత్రుల వ్యవహారశైలిపై పెదవి విరుస్తున్నారు. అసలు సీనియర్ మంత్రులకు ఏమైంది? రాజకీయంగా అలసిపోయారా?కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ఆ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పాలిటిక్స్‌లో 30 ఇయర్స్ అనుభవం ఉన్న నేతలు?. అసెంబ్లీలో అనుసరించిన విధానంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్షం ధాటిగా దాడి చేసినా, కొందరు మంత్రులు నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తించడం విమర్శలకు దారి తీస్తోందంటున్నారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో విరుచుకుపడితే? అధికార పక్షం పెద్దగా స్పందన కనిపించ లేదన్న వాదన వినిపిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్షాల దాడిని తిప్పికొట్టడానికి అనుభవం ఉన్న సభ్యులు లేకపోవడమే కారణమా? అంటీ అదీకాదనే వాదన ఉంది. ఎందుకంటే ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. 11 మంది మంత్రుల్లో అంతా సీనియర్లే అయినా? ప్రతిపక్షాల దాడిని అడ్డుకోలేకపోయారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మెజార్టీ మంత్రుల్లో కొందరు సమైక్య రాష్ట్రంలోనూ అమాత్య పదవులను అనుభవించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు ప్రస్తుతం ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. కానీ, వీరిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ప్రతిపక్ష దాడిని ఎదుర్కోవడంలో అనుభవానికి తగ్గట్టు వ్యవహరించలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తే? మంత్రుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పెదవి విరుస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ వారి శాఖలుపై చర్చ జరిగిన సందర్భాల్లో తప్ప, ఇంకెప్పుడూ మాట్లాడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఆర్థిక, విద్యుత్ శాఖలపై చర్చ సందర్భంగానే స్పందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో లేని సమయంలో తప్పదన్నట్లు రెస్పాండ్ అవుతున్నారు భట్టి. మరోవైపు శ్రీధర్ బాబు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు కాబట్టి సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటున్న సమయంలో తప్పదు కాబట్టి స్పందిస్తున్నారని, అది కూడా చాలా పరిమిత స్థాయిలోనే మాట్లాడుతున్నారన్న వాదన వినిపిస్తోంది. ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తప్ప.. మిగతా సీనియర్ మంత్రులు ఎవరూ స్థాయికి తగ్గట్టు విపక్షాన్ని ఎదుర్కోలేకపోయారనే చర్చ జరుగుతోంది. దీంతో సీనియర్లు ఇలా మౌనాన్ని ఆశ్రయించడం వెనుక కారణం ఏమైనా ఉందా? అని ఆరా తీస్తున్నారు. తమకు సంబంధం లేని విషయాల్లో కలగజేసుకుని అనవసరంగా బీఆర్ఎస్‌కు టార్గెట్ కావడం ఎందుకని చాలా మంది మంత్రులు సైలెంట్‌గా ఉంటున్నారని కొందరు చెబుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న దూరం కూడా సీనియర్ మంత్రుల మౌనానికి కారణమన్న టాక్ కూడా ఒకటుంది. ఏది ఏమైనా మంత్రుల మౌనాన్ని అదునుగా తీసుకుని బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై దాడి ఎక్కువ చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆలయం కూల్చివేత..హిందూవుల అందోళన

రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నీ కుర్మాల్గూడ జెఎన్నాయూఎం కాలనీలో హిందూ దేవాలయాన్ని రాత్రికి రాత్రి ధ్వంసం చేసారు దుండగులు. ప్రభుత్వ భూమిని కబ్జా యత్నం లో భాగంగా ఇతర మతస్తులు రాత్రికి రాత్రి జెండాలు కట్టారు. ప్రభుత్వ భూమి లో నిర్మించిన దేవాలయాన్ని రాత్రికి రాత్రి ఈ విధంగా హిందూ దేవాలయం ఒకటి మాత్రమే తొలగించడం పై హిందువులు మండిపడుతు న్నారు. ఇంతకు హిందూ దేవాలయాన్ని తొలగించింది దుండగులు హ లేక అధికారుల?పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బిసంఘటన స్థలానికి చేరుకున్న ఆదిభట్ల పోలీసులు,విచారణ ప్రారంభించారు.

# తెలంగాణ స్విమ్మర్ తేజస్‌కు కాంస్యం..

హైదరాబాద్ : జాతీయ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్ తేజస్ కాంస్యం పతకం సాధించాడు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 40వ సబ్ జూనియర్, 50వ జూనియర్ జాతీయ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్ కుమార్ టీఎస్ తేజస్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. మంగళవారం జరిగిన 100 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో స్విమ్మర్ తేజస్ 59:78 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. తేజస్ కాంస్య పతకం సాధించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. కాంస్య పతకం గెలుచుకున్న మన తెలంగాణ బిడ్డ తేజస్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాభినందనలు. నీ అద్భుత ప్రదర్శన తెలంగాణకు గర్వకారణం. భవిష్యత్‌లో కూడా ఇలాగే రాణించి, మరిన్ని విజయాలను సాధించేందుకు తెలంగాణ



ప్రజా ప్రభుత్వం నీకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# పోల్‌వాల్ట్ అథ్లెట్‌కు పోర్న్ సైట్ భారీ ఆఫర్

పారిస్: ఫ్రాన్స్‌కు చెందిన పోల్‌వాల్ట్ ఆటగాడు ఆంథోనీ అమ్మిరాటికి .. ఓ పోర్న్ సైట్ కంపెనీ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్ గేమ్స్‌లో పోల్‌వాల్ట్ చేసిన అమ్మిరాటి..
వాస్తవానికి ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు. కానీ క్వాలిఫైయింగ్ రౌండ్స్‌లో అతను చేసిన పోల్ వాల్టింగ్ జంప్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకవేళ అమ్మిరాటి పోర్న్ సైట్‌లో నటిస్తే, అతనికి రెండున్నర లక్షల డాలర్లు ఇవ్వనున్నట్లు కామ్‌సోడా వెబ్‌సైట్ ప్రకటన చేసింది.
ఇంతకీ పారిస్ ఈవెంట్‌లో ఏం జరిగిందో తెలుసుకుందాం. 21 ఏళ్ల అమ్మిరాటి.. పోల్ బార్‌తో.. హెయిట్ బార్‌ను జంప్ చేసేందుకు ట్రై చేశాడు. సుమారు 5.70 మీటర్ల ఎత్తులో ఉన్న హైట్ బార్‌ను జంప్ చేయబోయాడు. జంప్ సమయంలో అతను దాదాపు హైట్ బార్‌ను క్లియర్ చేశాడు. కానీ ఓ చిన్న పొరపాటు జరిగింది. జంపింగ్ సమయంలో ఆ అథ్లెట్ వృషణాలు.. హైట్ బార్‌ను తాకాయి. దీంతో ఆ హైట్ బార్ కిందపడిపోయింది. అమ్మిరాటి డిస్‌క్వాలిఫై అయ్యాడు.




పారిస్ పోల్‌వాల్ట్ ఈవెంట్‌లో అతను 12వ స్థానం సంపాదించాడు. ఫైనల్స్‌కు అర్హత సాధించని అతనికి కామ్‌సోడా పోర్న్ సైట్ వాళ్లు మాత్రం భారీ ఆఫర్‌ను ప్రకటించారు. వెబ్‌కామ్ షోకు 60 నిమిషాల సమయం కేటాయిస్తే, రెండున్నర లక్షల డాలర్లు ఇవ్వనున్నట్లు కామ్‌సోడా సీఈవో డార్నీ పార్కర్ తెలిపారు.

# ఇది నిజం కాకపోతే బాగుండు.. వినేశ్ ఫొగాట్ అనర్హతపై ఆనంద్ మహీంద్రా దిగ్భ్రాంతి!

రెజ్లింగ్ విభాగంలో పతకం ఖాయం అనుకున్న దశలో వినేశ్ ఫొగాట్ పై అనర్హత వేటు పడడం ఎంతో మందికి దిగ్భ్రాంతి కలిగించింది. ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరిన తొలి భారత రెజ్లర్‌గా ఘనత సాధించిన వినేశ్ ఫొగాట్ పతకం లేకుండానే వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు నిరాశకు లోనయ్యారు. సాధారణ అభిమానులే కాదు.. రాజకీయ, పారిశ్రామిక, క్రీడా ప్రముఖులు కూడా తమ నిరాశను సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేశారు.
క్రీడాంశాలను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా (%ూాఖుఅన మీుష్ట్రఱఅనతీు) --%ఎక్స్%--% ద్వారా తన స్పందన తెలియజేశారు. %--%నోనోనో.. ఇది పీడకల అయితే బాగుండు. ఇది నిజం కాకపోతే బాగుండు%--% అంటూ ట్వీట్ చేశారు.
ఆనంద్ మహీంద్రా మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా ఎంతో మంది ప్రముఖులు వినేశ్‌కు మద్దతుగా నిలిచారు. ఆమె ధైర్యం కోల్పోకూడదని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో ఆమెకు మద్దతుగా నిలవాలని అన్ని రాజకీయ పక్షాల నేతలూ వ్యాఖ్యలు చేశారు. కేవలం 100 గ్రాములు ఎక్కువ ఉందని ఆమెపై అనర్హత వేటు వేయడం దారుణమని



ఆప్ ఎంపీ అన్నారు.
ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడడంతో మరో ఫైనలిస్ట్‌కు స్వర్ణం దక్కనుంది. సిల్వర్ మెడల్‌ను మాత్రం ఎవరికీ ఇవ్వకుండా వదిలేస్తారు. తర్వాతి స్థానాల్లో నిలిచిన వారికి రెండు కాంస్య పతకాలను అందిస్తారు. సెమీస్‌లో ఓడిన రెజ్లర్లు ఇద్దరు రెజ్లర్లకు పోటీ పెట్టి అందులో గెలిచిన వారికి ఒక కాంస్యం అందిస్తారు. ఇక, మరో కాంస్యాన్ని రెఫిఛేజ్ రౌండ్ విజేతకు అందిస్తారు.

# తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన వినేశ్ ఫొగాట్..?

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. డీహైడ్రేషన్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సమాచారం. దీంతో ఆమెను అధికారులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. బరువు తగ్గడం కోసం ఫొగాట్ రాత్రంతా స్కిప్పింగ్, సైక్లింగ్, జాగింగ్ చేశారని.. దాని కారణంగా డీహైడ్రేషన్‌తో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ప్రస్తుతం పారిస్‌లోని ఆసుపత్రిలో వినేశ్ చికిత్స తీసుకుంటున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి.
కాగా, రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే . 50 కేజీల ఫ్రీ స్టయిల్ రెజ్లింగ్‌లో పోటీ చేసిన వినేశ్ ఫొగాట్.. ఫైనల్‌కి ప్రవేశించింది. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. దీంతో అంతా పతకం ఖాయమని అనుకున్నారు. అయితే, అనూహ్యంగా బరువు పెరిగిన కారణంగా ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ గేమ్‌కు కొద్ది క్షణాల ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది.



నిబంధనల ప్రకారం ఉండాల్సిన 50 కేజీల బరువు కంటే ఫొగాట్ 100 గ్రాములు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెపై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్నాయి. అనర్హత కారణంగా ఆమె పతకం గెలిచే అవకాశం కోల్పోయింది. ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేస్తోంది.

# రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు.. లోక్‌సభలో ప్రకటన చేసిన కేంద్రం

పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం ఆశలు గల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. ఈ నేపథ్యంలో వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రం ప్రకటన చేసింది. వినేశ్ ఫొగాట్ అనర్హత అంశంపై పార్లమెంట్‌లో చర్చకు విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలు పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో ఫొగాట్ అనర్హతపై కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఇవాళ మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటన చేశారు. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. 'ఈ రోజు వినేశ్ ఫొగాట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీంతో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత ఒలింపిక్ సంఘం తీవ్ర నిరసన తెలియజేసింది. ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐవోఏ అధ్యక్షురాలితో మాట్లాడారు. ఈ అంశంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. వినేశ్ ఫొగాట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని రకాల సాయాన్ని అందించింది' అని మాండవీయ లోక్‌సభలో వెల్లడించారు. కాగా, రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్



ఫొగాట్ పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే . 50 కేజీల ఫ్రీ స్టయిల్ రెజ్లింగ్‌లో పోటీ చేసిన వినేశ్ ఫొగాట్.. ఫైనల్‌కి ప్రవేశించింది. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. దీంతో అంతా పతకం ఖాయమని అనుకున్నారు. అయితే, అనూహ్యంగా బరువు పెరిగిన కారణంగా ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ గేమ్‌కు కొద్ది క్షణాల ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది.
నిబంధనల ప్రకారం ఉండాల్సిన 50 కేజీల బరువు కంటే ఫొగాట్ 100 గ్రాములు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెపై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్నాయి. అనర్హత కారణంగా ఆమె పతకం గెలిచే అవకాశం కోల్పోయింది. ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేస్తోంది.

# రెజ్లింగ్‌లో వెయిట్ రూల్స్ ఏం చెబుతున్నాయి.. వినేశ్ పోగట్ ఎక్కడ విఫలమైంది?

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓవర్ వెయిట్ కారణంగా.. రెజ్లర్ వినేశ్ పోగట్.. రెండో రోజు అనర్హురాలైంది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు దూరమైంది.
అధిక బరువు వల్ల వినేశ్.. చరిత్రను సృష్టించే అవకాశాన్ని చేజార్చుకున్నది. అయితే రెజ్లింగ్‌లో రెండు రోజులు వరుసగా బరువును చెక్ చేస్తారు. ప్రిలిమినరీ రౌండ్స్ రోజుతో పాటు ఫైనల్స్ జరిగే రోజు ఉదయం కూడా వెయిట్‌ను చెక్ చేస్తారు. ఇంతకీ రెజ్లింగ్‌లో వెయిట్ రూల్స్(%ఔతీవర్శ్రీఱఅస్త్ర ఔవఱస్త్రష్ట్ =బశ్రీవం%) ఎలా ఉంటాయో తెలుసుకుందాం.
ఒలింపిక్స్‌లో ఈసారి వినేశ్ 50 కేజీల ఫ్రీ స్టయిల్‌లో పోటీపడింది. అయితే ప్రిలిమినరీ రౌండ్ రోజున ఆమె .. వెయిట్ లిమిట్ సరిగానే ఉన్నది. మంగళవారం జరిపిన బరువు కొలతలో ఆమె సక్సెస్ అయ్యింది. కానీ ఆ రోజు వరుసగా మూడు బౌట్స్ ఆడిందామె. ఇక రోజంతా ఆమె కొంత ఆహారాన్ని తీసుకున్నది. దీంతో వినేశ్ బరువు పెరిగినట్లు అంచనా వేశారు. రాత్రికి రాత్రే ఆమె రెండు కిలోల బరువు తగ్గాల్సిన పరిస్థితి వచ్చింది. వెయిట్ రూల్‌ను అందుకోవాలంటే ఆమె శ్రమించక తప్పలేదు.
ప్రత్యక్ష సాక్ష్యుల ప్రకారం.. నిన్న రాత్రి వినేశ్ పోగట్.. తీవ్రంగా శ్రమించింది. సెమీస్ మ్యాచ్ తర్వాత స్కిప్పింగ్ చేసింది. బరువు తగ్గేందుకు రాత్రంతా అన్ని ప్రయత్నాలు చేసింది. ఎంత ప్రయత్నించినా.. ఆమె మరో వంద గ్రాములు అధిక బరువు ఉన్నట్లు



వెయిట్ టెస్టు టైంలో తెలిసింది.
యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ రూల్ బుక్ లోని ఆర్టికల్ 11 ప్రకారం.. ఒకవేళ ఎవరైనా అథ్లెట్.. తొలి రోజుతో పాటు రెండో రోజు కూడా ఒకే రకమైన వెయిట్‌ను చూపించలేని క్షణంలో.. ఆ అథ్లెట్‌ను కాంపిటీషన్ నుంచి ఎలిమినేట్ చేస్తారు. ఆ అథ్లెట్‌కు చివరి ర్యాంక్‌ను కేటాయిస్తారు. అయితే బరువు విషయంలో వినేశ్ విఫలమైంది. దీంతో ఆమెను పోటీ నుంచి అనర్హురాలిగా ప్రకటించారు. కనీసం సిల్వర్ మెడల్ గెలిచే అవకాశాన్ని కూడా ఆమె కోల్పోయింది.
50 కేజీల విభాగంలో ఇప్పుడు గోల్డ్ మెడల్‌ను ఒకరికి అందజేస్తారు. ఇద్దరికి కాంస్య పతకాలను ఇస్తారు.

# వినేశ్ ఫొగాట్‌పై అనర్హత దిగ్భ్రాంతి కలిగించింది : ఐఓఏ చీఫ్ పీటీ ఉష

పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత దిగ్భ్రాంతి కలిగించిందని భారత ఒలింపిక్ సమాఖ్య (%×ూూ%) ప్రెసిడెంట్ పీటీ ఉష ఆవేదన వ్యక్తం చేశారు.
తాను కొద్దిసేపటి కిందట ఒలింపిక్ విలేజ్ పాలిక్లినిక్‌లో చికిత్స పొందుతున్న వినేశ్‌ను కలిశానని ఆమె తెలిపారు. ఐఓఏ నుంచి తాము ఆమెకు పూర్తి మద్దతు తెలియచేస్తామని భరోసా ఇచ్చామని వెల్లడించారు.
భారత ప్రభుత్వంతో పాటు దేశం యావత్తూ వినేశ్ ఫొగాట్ వెంట ఉందని చెప్పామని తెలిపారు. వినేశ్‌కు అవసరమైన వైద్య సాయంతో పాటు నైతిక స్థైర్యాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పోటీకి అవసరమైన అర్హతలు పొందేందుకు వినేష్ వైద్య బృందం రాత్రంతా అవిశ్రాంతంగా పనిచేసిందని తమకు తెలుసునని పీటీ ఉష తెలిపారు. కాగా, పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకునే అవకాశాన్ని రెజ్లర్ వినేశ్ ఫోగట్ చేజార్చుకున్నది.
ఓవర్ వెయిట్ కారణంగా ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు. వాస్తవానికి ఇవాళ ఆమె గోల్డ్ మెడల్ మ్యాచ్ ఆడాల్సి ఉన్నది. అయితే వినేశ్ ఫోగట్ డిస్‌క్వాలిఫై అయిన నేపథ్యంలో.. భారత ప్రధాని నరేంద్ర మోదీ(%ూవీ వీశీఱ%) స్పందించారు. వినేశ్, నువ్వు చాంపియన్లకే చాంపియన్ అంటూ ఆయన ఎక్స్ అకౌంట్‌లో కామెంట్ చేశారు. భారత దేశానికి గర్వకారణమని, ప్రతి ఒక్క



భారతీయుడికి ప్రేరణగా నిలుస్తున్నావని తెలిపారు.
పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది.

రెజ్లింగ్ ఫైనల్‌కు (%×అఅఖుఅ షతీవర్శ్రీవతీ%) చేరిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ (%ఎఱఅవంష్ట్రూష్ట్రశీస్త్రష్%) పతకం ఆశలు ఆవిరయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేస్తోంది. వినేష్ ఫొగాట్‌పై అనర్హత వేటు దేశానికి నష్టమని బీజేపీ ఎంపీ కరణ్ భూషణ్ సింగ్ అభివర్ణించారు. ఫెడరేషన్ ఈ విషయం పరిశీలించి ఏం చేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# స్వదేశానికి చేరుకున్న మను బాకర్.. ఢిల్లీలో ఘన స్వాగతం

పారిస్ ఒలింపిక్స్ లో సంచలనం సృష్టించిన షూటర్ మను బాకర్ భారత్ చేరుకున్నారు. విశ్వ క్రీడలో చారిత్రాత్మక ప్రదర్శన అనంతరం తాజాగా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇవాళ ఉదయం కోచ్ జస్పాల్ రాణా తో కలిసి దేశరాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా షూటర్‌కు ఘన స్వాగతం లభించింది. కాగా, పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో మను బాకర్ రెండు పతకాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రెండు సార్లూ కాంస్య పతకాన్ని ముద్దాడింది. అయితే, ఈ విశ్వ క్రీడల్లో హ్యాట్రిక్ మెడల్స్ కొట్టే అవకాశాన్ని మను చేజార్చుకుంది. ఈవెంట్‌లో టాప్ ఫామ్‌లో ఉన్న ఆ షూటర్.. 25మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌లో తృటిలో కాంస్య పతకాన్ని మిస్ చేసుకుంది. దీంతో రెండు పతకాలతోనే సరిపెట్టు



కోవాల్సి వచ్చింది. రెండు పతకాలతోపాటు ఎన్నో రికార్డులను కూడా తన పేరిట లిఖించుకుని భారత్ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పింది.

# పారిస్ ఒలింపిక్స్.. క్వార్టర్స్‌లో ఓడిన భారత మహిళల టేబుల్ టెన్నిస్ జట్టు

పారిస్ ఒలింపిక్స్ టేబుల్ టెన్నిస్ టీమ్ ఈవెంట్‌లో భారత్ పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల టీమ్ ప్రిక్వార్టర్స్‌లో నిష్క్రమించగా.. తాజాగా క్వార్టర్స్‌లో మహిళల జట్టు ఓడింది. క్వార్టర్స్‌లో భారత్‌పై 1-3 తేడాతో జర్మనీ విజయం సాధించింది. తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్ 1-3 (5-11, 11-8, 10-12, 6-11)తో యువాన్, జియోనా చేతిలో ఓడింది. దీంతో జర్మనీ ఆధిక్యంలోకి వెళ్లింది. సింగిల్స్ తొలి మ్యాచ్‌లో మనికా బాత్రా 1-3 (11-8, 5-11, 7-11, 5-11)తో కౌఫ్మాన్ అన్నెట్ చేతిలో పరాజయం చవిచూసింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 3-1 (19-17, 1-11, 11-5, 11-9) అద్భుతంగా పోరాడి షాన్ జియోనాపై విజయం సాధించింది. నాలుగో మ్యాచ్‌లో శ్రీజ 0-3 (6-11, 7-11, 7-11) నిరాశపర్చడంతో భారత్ ఓటమిపాలైంది.
ప్రిక్వార్టర్స్‌లో ఓడిన అంతిమ్
మహిళల రెజ్లింగ్‌లో అంతిమ్ నిరాశపర్చింది. మహిళల 53 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంతిమ్‌పై 0-10 తో యెట్గిల్ (తుర్కియే) విజయం సాధించింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**